www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 356 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, April, 9, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## చేనేతలో టెండర్ల విధానం

# రద్దు చేయండి..

## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ...

## సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్...





హైదరాబాద్,ఏప్రిల్8 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువా త తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి- డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. నుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎప్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## లెబనాన్‌పై విరుచుకు పడ్డ ఇజ్రాయిల్

## 10 నిమిషాల్లో 100 వైమానిక దాడులు


టెలి అవీవ్,ఏప్రిల్8 : లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్ లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. దాడులు జరిగిన ప్రాంతాల్లో అంబులెన్సులు, వైద్య సిబ్బంది సహాయక చర్యలు కొనసాగి స్తున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. క్షతగాత్రులతో లెబనాన్‌లోని అన్ని ఆసుపత్రులు నిండిపోయాయని ఆరోగ్య మంత్రి తెలిపారు. 1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై



హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఓటర్ల జాబితాలో నా పేరు తొలగించారు...

### సామాజిక కార్యకర్త ఇమ్రాన్ జాకీ



హైదరాబాద్, ఏప్రిల్,8: భారతదేశ పాస్‌పోర్ట్‌తో 50 దేశాలకు పైగా ప్రయాణించానని, దేశంలో తన గుర్తింపు ప్రశ్నార్థకమైందని కోల్‌కతా వ్యాపార వేత్త, సామాజిక కార్యకర్త ఇమ్రాన్ జాకీ (58) తెలిపారు. భారతీయ పౌరుడిగా విదేశాల్లో గర్వంగా తిరిగానని అన్నారు. ఓటర్ల జాబితా నుండి తనపేరును తొలగించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్‌లో,ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితా నుండి లక్షలాది మంది పేర్లు తొలగించిన సంగతి తెలిసిందే. వారిలో ఇమ్రాన్ జాకీ పేరు కూడా ఉంది. పేర్లు తొలగించబడిన వారంతా అణగారిన వర్గాలకు చెందినవారు. తమపేర్లను ఎందుకు తొలగించారన్న ప్రశ్నించలేనిపరిస్థితుల్లో ఉన్నారు. సర్‌ప్రక్రియలో ఉన్న అన్యాయమైన, వివక్షాపూరిత స్వభావాన్ని ఇమ్రాన్ ఉదాహరణ స్పష్టం చేసింది. భారతీయ పౌరుడిగా తన జాతీయతను గుర్తింపుకు అవసరమైన అన్ని పత్రాలను తాను సమర్పించానని అన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం..



## నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు...

అసోం, కేరళ, పుదుచ్చేరిలో నేడు ఒకే విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

మూడు ప్రాంతాల్లో కలిపి 6.1కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగం

అసోంలో వరుసగా మూడోసారి గెలుపుపై బీజేపీ ధీమా...

తిరువనంతపురం, ఏప్రిల్,8: దేశవ్యాప్తంగా రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తున్న అసెంబ్లీ ఎన్నికల పర్వంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. నేడు రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అసోం,కేరళ రాష్ట్రాలతో పాటుపుదుచ్చేరి కేంద్రపా లిత ప్రాంత ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారు. మూడు ప్రాంతాల్లో కలిపి 6.1కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. ఈఎన్నికలు ప్రాంతీయ,జాతీయ పార్టీలకు ఒక అగ్నిపరీక్షగా మారనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఈ ఎన్నికల ఫలితాలను కూడా మే4వ తేదీన ప్రకటించనున్నారు. అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడఎన్డీయే కూట మిలో భాగంగా బీజేపీ వరుసగా మూడోసారి ప్ర భుత్వాన్ని ఏర్పాటు చేయాలని పట్టుదలగా ఉంది.

## మెట్రో రైల్లో ప్రయాణించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఏప్రిల్,8: తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎటువంటి హంగూ ఆర్భాటాలు లేకుండా, ఒక సామాన్య ప్రయాణికు డిలా మెట్రోలో ప్రయాణించి అందరినీ



ఆశ్చర్యపరిచారు. నగరంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లాల్సి ఉండగా, ట్రాఫిక్ ఇబ్బందులను దాటుకుని త్వరగా చేరుకోవడానికి మంత్రి మెట్రోను ఎంచుకున్నారు. సెక్యూరిటీ హడావుడి లేకుండా ఎర్రమంజిల్ స్టేషన్‌లో స్వయంగా టికెట్ కొనుగోలు చేసి మియాపూర్ వరకు ప్రయాణించారు. రైలులో ప్రయాణికుల రద్దీఎక్కువగా ఉండటంతో, మంత్రి తన హోదాను పక్కన పెట్టి తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే వెళ్లారు. ప్రయాణ సమయ ంలో తోటి ప్రయాణికులతో సరదాగా మాట్లాడారు.

## హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు



బీఆర్ఎస్ హయాంలోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ జరిగిందన్న మంత్రి

### నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమైనట్లు వెల్లడి

ఇది ప్రభుత్వ భూమి అని కేసీఆర్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయలేదన్న మంత్రి..

హైదరాబాద్,ఏప్రిల్,8: నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆసంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జ రిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆ రోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకో ర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలుచేయలేదని ఆరోపించారు.

## బెంగాల్‌లో లక్షలాది ముస్లిం ఓట్లను న్యాయపరిశీలనలో ఉంచారు

### - అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్,8: పశ్చిమ బెంగాల్‌లో ఆయా నియోజకవర్గాల్లో పెద్దమొత్తంలో ముస్లింల పేర్లను న్యాయ పరిశీలన జాబితాలో ఉంచడంపై మజ్లిస్‌పార్టీఅధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంషేర్‌గంజ్ నియోజకవర్గంలో 55 శాతం మంది ముస్లింలు, మోతాబరిలో 54.2 శాతం, మణిక్‌చక్‌లో 50శాతం,బెర్హాంపూర్‌లో 61.6 శాతం మ ందిముస్లింల పేర్లు పరిశీలన జాబితాలో నిలిచిపోయాయని ఆరోపిం చారు. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో లక్షలాది మంది ముస్లింల ఓటుహక్కును ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి ఓటు హక్కు విషయమై 'ఫారెనర్స్ ట్రైబ్యునల్' ఎప్పుడు నిర్ణయం తీసుకు ంటుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు.

## తమిళనాడులో

# ఈసీ కొరడా...




### సీఎస్‌పై బదిలీ వేటు, కొత్త సీఎస్‌గా సాయికుమార్ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ కీలక చర్యలు...

చెన్నై, ఏప్రిల్,8: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎన్.మురుగానందంను తక్షణమే ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.సాయికుమార్‌ను కొత్త సీఎస్‌గా నియమి ంచింది. ఈ మార్పులను వెంటనే అమలు చేసి, బుధవారం సాయంత్రం 6 గంటలలోపు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## హర్మూజ్ గుండా వెళ్లే నౌకలపై టోల్ వసూలు చేయబోం..

### ఇరాన్‌తో చర్చల అనంతరం ఒమన్ ప్రకటన - టోల్ ఫీజు వసూలు చేయాలని ఇరాన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్,8: హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై టోల్ ఫీజు వసూలు చేసే ప్రణాళికలు ఏమీ లేవని గల్ఫ్ దేశం ఒమన్ స్పష్టం చేసింది. టోల్ ఫీజు వసూలు చేయాలన్న ఇరాన్ ప్రతిపాదనను ఒమన్ వ్యతిరేకించింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ పంపిన 10 డిమాండ్లలో టోల్ ఫీజు వసూలుచేయడం కూడా ఉంది. గల్ఫ్ దేశాల నుంచి చమురు రవాణాకు కీలక ప్రాంతం హర్మూజ్ జలసంధి. 53 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఈ జలసంధికి ఇరువైపులా ఇరాన్, ఒమన్‌దేశాలు ఉంటాయి. ఇప్పటి వరకు ఈమార్గం గుండా వెళ్లే నౌక లకు ఎలాంటి టోల్ ఫీజు లేదు. ప్రస్తుత యుద్ధం నేపథ్యంలో ఇరాన్ టోల్ ఫీజు ప్రతిపాదన చేసింది.



# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

## - లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడు-రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ వెంపటి అపర్ణ తీర్పు

సింగరేణి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 8:అదేర్ల ఉపేందర్ కు యవజ్జివ కారాగార శిక్ష, 15 వేల రూపాయలు జరిమానా రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ వెంపటి అపర్ణ తీర్పు చెప్పి నట్లు కారేపల్లి ఎస్ ఐ బైరు గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వృద్ధురాలిని దారుణంగా హత్య చేసి శరీర భాగాలను ముక్కలుగా చేసి రైలు పట్టాలపై పడవేసిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లిలో 2021 ఎప్రిల్ 21 న కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సింగరేణి మండల కేంద్రంలో ని అంబేద్కర్ కాలనీకి చెందిన ఆదెర్ల ఉపేందర్ భజ్యాతండాకు చెందిన అజ్మీరా నాజి(70) అనే వృద్ధురాలిని లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు తన ఇంటి వద్దనే హత్య చేశాడు. కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేసి బస్తాలో వేసుకుని మరో యువకుడి సాయంతో తరలించేందుకు ప్రయత్నించాడు. యువకుడు ఆ బస్తా గురించి అడగ్గా.. అది అడవి పంది అని, దుర్వాసన వస్తుండటంతో అటవీ అధికారులు చూస్తే కేసు అవుతుందని బయట పడవేస్తున్నానని నమ్మబలికి ఆ యువకుడి సాయంతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం తిర్లాపురం రైల్వే ట్రాక్పై పడవేశారు. అయితే, ఉపేందర్ మాటలతో అనుమానం వచ్చిన సదరు యువకుడు మూట విప్పి చూడగా అందులో మొండెం కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన సదరు యువకుడు కారేపల్లి పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఉపేందర్ ను పట్టుకుని కేసు నమోదు చేసి



విచారణ చేపట్టారు. కాగా.. తాను లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకే హత్య చేశానని, శవాన్ని మాయం చేసేందుకే ఇలా చేశానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నట్లు తెలిపారు.కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, (ప్రస్తుతం రిటైర్డ్) అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్లు పి.సురేష్, శ్రీనివాసులు, ఆరిఫ్ అలీఖాన్, అదనపు ప్రభుత్వ న్యాయవాది. స్వప్న, కారేపల్లి ఎస్సై గోపి,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ ం. వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ యూసఫ్ (హోంగార్డ్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

# ఎమ్ డిఆర్-టిబి చికిత్సలో శస్త్రచికిత్స కీలక పాత్ర!

## - యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో అత్యాధునిక థొరాసిక్ వైద్యం - మొండి టీబీపై యుద్ధానికి 'మల్టీ డిసిప్లినరీ' విధానం అవసరం - సరైన సమయంలో సర్జరీతో మెరుగైన ఫలితాలు - డాక్టర్ మంజునాథ్ బాల్


ప్రజాదర్బార్,కరీంనగర్ : దేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్-రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ ఎమ్ డిఆర్-టిబి నిర్వహణలో అధునాతన చికిత్సల ప్రాముఖ్యతను యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ నొక్కి చెప్పింది. కీలకమైన మందులకు లొంగని టీబీ జాతుల వల్ల సంభవించే ఈ వ్యాధికి కేవలం మందులే కాకుండా, అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్స కూడా తోడైతే రోగి త్వరగా కోలుకునే అవకాశం ఉందని వైద్య నిపుణులు వెల్లడించారు. యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాల్ మాట్లాడుతూ..ఎమ్ డిఆర్-టిబి చికిత్సకు డ్రగ్ థెరపీ పునాది అయినప్పటికీ, కొంతమంది రోగుల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శస్త్రచికిత్స ఒక గొప్ప వరంగా మారుతుంది. దీనివల్ల రోగి జీవన నాణ్యత మెరుగుపడుతుంది" అని తెలిపారు, ప్రధానంగా సర్జరీని ఊపిరితిత్తుల ఒక నిర్దిష్ట భాగానికి ఇన్ఫెక్షన్ పరిమితమైనప్పుడు, దీర్ఘకాలంగా మందులు వాడుతున్నా ఇన్ఫెక్షన్ తగ్గనప్పుడు, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్నప్పుడు లేదా రక్తపు వాంతులు (హీమోప్టిసిస్) అవుతున్నప్పుడు చేస్తారు అని తెలిపారు వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టోమీ, సెగ్మెంటెక్టోమీ లేదా పల్మోనెక్టోమీ వంటి అత్యాధునిక శస్త్రచికిత్సలను యశోద హాస్పిటల్స్లోని థొరాసిక్ విభాగంలో నిర్వహిస్తున్నారు. పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రోబయాలజిస్టుల సమన్వయంతోకూడిన 'మల్టీ డిసిప్లినరీ' విధానం వల్ల




బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందని పేర్కొన్నారు. టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు, నిరంతర కఫం, టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వైద్యులు సూచించిన యాంటీ-టీబీ థెరపీని ఖచ్చితంగా పాటించాలి. చికిత్సలో అంతరాయం మందులు వాడటంలో మధ్యలో గ్యాప్ వస్తే డ్రగ్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో ఎమ్ డిఆర్-టిబి ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని యశోద హాస్పిటల్స్ భరోసా ఇచ్చింది..

# పేరేపల్లి గ్రామాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే

కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 8:సింగరేణి మండలం లోని కొన్ని గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యేల వివక్షత, నిధుల మంజూరులో జాప్యం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాలను చిన్నచూపు చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా పంచాయతీలకు ఇమాక్స్ లైట్స్ కేటాయింపుల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్రంగా వివక్ష చూపుతున్నారని పేరేపల్లి గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి మండలం లోని 41 గ్రామ పంచాయతీలలో అన్ని గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే ఐమాక్స్ లైట్స్ పంపిణీ చేశారు. ఐ మాక్స్ లైట్స్ కేటాయింపుల్లో పేరేపల్లి గ్రామానికి వివక్ష చూపుతున్నారని, ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీయే సర్పంచ్ గా ఉంది కదా మరి మాకు ఎందుకు ఐ మ్యాక్స్ లైట్స్ ఇవ్వడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరేపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి వర్గీయులనే కారణంగానే ఐమాస్ లైట్స్ మంజూరు చేయడం లేదని ప్రజలు అంటున్నారు. సింగరేణి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో మేజర్ గ్రామపంచాయతీ



పేరుపల్లి గ్రామము ఒకటీ గా ఉందని, ఎమ్మెల్యే అనుచరులకు, వర్గీయులకు మాత్రమే ఐమాక్స్ లైట్స్ తో పాటు అభివృద్ధికి కావలసింది నిధులను అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పేరేపల్లి గ్రామానికి ఐమాక్స్ లైట్స్ అందించాలని పేరుపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎలాంటి పరిమితులు లేకుండా మొక్కజొన్న పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## చింతకాని మండల తెలుగు రైతు సంఘం మరియు మండల పార్టీ డిమాండ్

చింతకాని ప్రజా దర్బార్ ఏప్రిల్ 08...(ప్రతినిధి) చింతకాని మండలం టిడిపి కార్యాలయంలో రైతు సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశంలో చింతకాని మండలంలో రైతులు పండించిన మొక్కజొన్నలు 26 క్వింటాల వరకే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం విధించిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని రైతుల దగ్గర ఉన్న మొక్కజొన్నలు మొత్తం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎకరానికి 40 క్వింటాల్ దిగుబడి వస్తే కేవలం 26 క్వింటాళు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటన ఇవ్వడం వల్ల మిగతా పంట ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారన్నారు ప్రైవేట్ వ్యాపారస్తులు కేవలం 1800 రూపాయల ధరకే కొనడం వల్ల రైతు కింటాకు 600 రూపాయల దాకా నష్టపోవాల్సి వస్తుందని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతు దగ్గర ఉన్న గింజతో సహా కొనుగోలు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు అలాగే కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి పెట్టుబడి పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులు దగ్గర బ్యాంకు దగ్గర అప్పులు తెచ్చి ప్రయాసలు కూర్చి పంట పండిస్తే కౌలు రైతుల వద్ద కూడా ఆంక్షలు విధిస్తున్నారని వెంటనే కౌలు



రైతులు కూడా ఆదుకోవాలని మండల టిడిపి ఉపాధ్యక్షులు న నక రామారావు కోరినారు నాగులవంచ పాతర్లపాడు పొద్దుటూరు తదితర గ్రామాల్లో వెంటనే మార్క్ పేడ్ కేంద్రాలను తెరచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని ఏటుకూరి రవి డిమాండ్ చేశారు ఈ పత్రిక సమావేశంలో మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ సీనియర్ నాయకులు ననక గోపాలరావు, బండి ప్రసాద్, కూచిపూడి సతీష్, కేతపోయిన సురేష్, పొనుగోటి బాబు రావు, కిలారి గోపి, పొనుగోటి మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు

# పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## - లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్

నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 8) పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువులను ఆరోగ్యవంతమైన వాటికి దూరంగా ఉంచాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశువులను సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. 35 గేదెలకు, దూడలకు 40 తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్య



సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరు జేవివో వై నాగరాజు రైతులు శాగంటి సత్తయ్య పందిరి వీర సోములు గెండల ఉపేందర్ శాగంటి అంజయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి: దొమ్మాటి నర్సయ్య



ఎల్లారెడ్డి పేట, ఏప్రిల్ 08, ప్రజాదర్బార్ : ఎల్లారెడ్డిపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల మండలానికి అదనంగా 151 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో, వచ్చే మే నెలలో రెండో విడతగా మరిన్ని ఇండ్లు మంజూరు అయ్యే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి, సమయానికి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు అనవేనీ రవి యాదవ్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్య, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బీసీ సంఘాల సంఘీభావం



ప్రజాదర్బార్, కరీంనగర్ : శాతవాహన వైస్ ఛాన్సలర్ పై బురద చల్లడం మానుకోవాలని బీసీ సంఘాల నేతలు హెచ్చరించారు బుధవారం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు మద్దతుగా దురుద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని అన్ని బిసి సంఘల నేతలు శాతవాహన యూనివర్సిటీ గేటు ముందు సంఘీభావం తెలిపారు, యూనివర్సిటీ పనితీరు కు మెరుగైన చర్యలు చేపడుతున్న విసి ని కొంతమంది కావాలని అడ్డు తగులుతున్నరని విమర్శించారు. ప్రభుత్వ జీతా భత్యం పొందుతూ పనిచేయ కుండా కొంతమంది రాజకీయాలు చేస్తూ యూనివర్సిటీ పరువు తీస్తున్నారని విమర్శించారు. బిసి వర్గాలు వున్నత పదవుల లో వుంటే తట్టుకోలేక అక్కసు వెళ్లగక్కు తూన్నా రని ఆరోపించారు. విద్యార్థుల ప్రగతి కోసం పనిచేస్తున్న విసీని పనిగట్టుకొని వెనక్కే లాగే కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. బిసి వర్గాల మీద అనవసర ఆరోపణలు, బురద చల్లడం మానుకోవాలని సూచించారు.బిసి ఉద్యోగుల కు మంచి పేరు వస్తే తట్టుకోలేక ఒక వర్గం పేరు చెప్పుకొని కొంత మంది బిసి ల మనో స్థైర్యం దెబ్బ తీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం , బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ యువజన సంఘం అధ్యక్షులు నర్సింగొజు శ్రీనివాస్ , మాదాసు సంజీవ్ , పట్టణ అధ్యక్షులు హనుమాన్ల నితిన్ , బీసీ కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య , గరిగ కోటేశ్వర్ , లింగంపల్లి శ్రీనివాస్, వంగల రవి గోపాల్ , పొన్నాల తిరుపతి , కల్వ మధుబాబు , కే సతీష్ తోపాటు అన్ని బీసీ సంఘాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## భద్రాద్రి గడ్డపై బెల్ట్ షాపుల

# రాజ్యానికి అడ్డుకట్ట వేసేదెవరు?

కొత్తగూడెం ఏప్రిల్ 8/ ప్రజా దర్బార్: భద్రాద్రి కొత్తగూడెం రామవరం, 14 నెంబర్, త్రీ ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప.. ఈ పేర్లు వింటే ఒకప్పుడు కార్మిక శక్తి, శ్రమజీవుల స్వేదం గుర్తొచ్చేవి. కానీ నేడు, ఈ ప్రాంతాలన్నీ లిలి'మద్యం మాఫియా'లిలి కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. గల్లీ గల్లీకి పుట్టగొడుగుల్లా వెలిసిన బెల్ట్ షాపులు సామాన్యుడి రక్తాన్ని జలగల్లా పీలుస్తుంటే, వ్యవస్థను కాపాడాల్సిన అధికారులు మాత్రం లిలి'కాసుల కక్కుర్తి'లిలితో నిద్రపోతున్నారా? లేక వారికే దాసోహం అన్నారా? రుద్రంపూర్ పంచాయతీలో పరిస్థితి మరీ ఘోరం. అర కిలోమీటరు లోపే 9 బెల్ట్ షాపులు ఉన్నాయంటే ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక అధికారుల నిర్లక్ష్యమా? లిలిప్రభుత్వ పాఠశాలల పక్కనేలిలి అటు ఇటు మద్యం విక్రయాలు సాగుతుంటే, ఆ పసి హృదయాలకు మనం ఇచ్చే సందేశం ఇదేనా? విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన స్కూళ్ల పక్కనే మందు వాసన కొడుతుంటే, ఎక్సైజ్ శాఖ అధికారులు ఏ కళ్లతో చూస్తున్నారు? వారి నిబంధనల పుస్తకాలు ఏ మూల దాచుకున్నారు? కార్మిక లోకం కంటతడి: రోజంతా చెమటోడ్చి సంపాదించిన కూలి డబ్బులు సగానికి పైగా బెల్ట్ షాపుల పాలవుతున్నాయి. ఇంట్లో పిల్లల ఆకలి కేకల కంటే, బెల్ట్ షాపుల యజమానుల గల్లా పెట్టెలే అధికారులకు ముఖ్యమయ్యాయా? 24 గంటల అందుబాటులో ఉండే ఈ అక్రమ విక్రయ కేంద్రాల వల్ల యువత మత్తుకు బానిసలై తల్లిదండ్రులపై తిరగబడుతున్నారు. రేపటి పౌరులను వ్యసనపరులుగా మారుస్తున్న ఈ వ్యవస్థను ప్రశ్నించే నాథుడే లేడా? ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.. "అధికారులందరికీ ముడుపులు



అందుతున్నాయి, అందుకే వారు మౌనంగా ఉన్నారు" అని. పర్మిషన్ లేకుండా, అడ్డగోలుగా వ్యాపారం చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్నది మద్యం వ్యాపారుల ప్రయోజనాల కోసం కాదు, సామాన్య ప్రజల రక్షణ కోసం అని మర్చిపోయారా? గఅధికారులారా! ఇకనైనా మీ కుంభకర్ణ నిద్రను వీడండి. మీ మౌనం రేపు ఒక తరాన్నే నాశనం చేస్తుంది. తక్షణమే ఆ అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపకపోతే, బాధితులైన కుటుంబాలు రోడ్డు మీదకు వచ్చి మిమ్మల్ని నిలదీసే రోజు దగ్గర్లోనే ఉంది. అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Thursday, April, 9, 2026

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డిని ఘన సన్మానం



రంగారెడ్డి 8 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– షాద్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవి ధంగా వారితో పాటు బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,కందూరి మనోహర్ రెడ్డి, వంశీకృష్ణ, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎదిర రాజు, అనేమోనీ కృష్ణ యాదవ్, ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్, కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ డెయిరీ 'కళ్యాణమస్తు' పథకంలో పుస్తెమట్టెలు అందజేత



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 08(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో పాడిరైతు పల్లె లక్ష్మరెడ్డి -- కళల కూతురు రజిత వివాహ సందర్భంగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రూట్ సూపర్వైజర్ ఉమ్మారెడ్డి భానుచందర్ రెడ్డి పుస్తెమట్టెలను అందించారు. ఈ సందర్భంగా ఉమ్మారెడ్డి భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. అందులో భాగంగా 'కళ్యాణమస్తు' పథకం ద్వారా ఆడబిడ్డల వివాహాలకు పుస్తెమట్టెలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లె పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు సింగిరెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్లు రాగులు రాజిరెడ్డి, ఏలేటి విజయ్ రెడ్డి, తొంటీ రాజయ్య, పల్లె లక్ష్మరెడ్డి, గొట్టిపర్తి రాజు, సుంకపక దేవయ్య, పోచంపెల్లి రంగయ్య, బీమరి రాములు, సెక్రటరీ ఐరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మూల నక్షత్ర పూజలు



జగిత్యాల,ఏప్రిల్ 08,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణానికి సమీపంలో ని నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కొలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూల నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు ఉదయం అమ్మవారి మూల విరాట్ కి అభిషేకం నిర్వహించి తదుపరి పూలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు తదుపరి భక్తుల చే ఉదయం 9 గం.లకు సరస్వతి హోమం నిర్వహించారు. తదుపరి కోరిన కోరికలు తీర్చుతున్న చదువుల తల్లికి భక్తులు ముడుపులు కట్టుకున్నారు ఉదయం 10గం లకు చిన్న పిల్లలకు అక్షరబ్యాసాలు ఘనంగా నిర్వహించారు. తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ మూల నక్షత్రం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే విచ్చేసినటువంటి భక్తులకు 12 గం లకు విచ్చేసినటు వంటి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పౌండర్ మాజీ ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు దంపతులు, కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు దంపతులు,ఆలయ కమిటీ సభ్యులు వెన్నమనేని కృష్ణారావు దంపతులు, గంప రాములు, చకినం ప్రసాద్ ,బోనగిరి సురేష్, ఏలిమిల్ల సత్తయ్య, బాపురెడ్డి ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నర్సింహ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 08, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా: వేసవి కాలంలో ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి గారు ప్రారంభించారు.

ఈ చలివేంద్రాన్ని మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి గారు మాట్లాడుతూ, తీవ్ర ఎండల సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో సేవామయమైన కార్యక్రమమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు కూడా ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు.

అలాగే వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని, అవసరం లేకుండా ఎండలో తిరగకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు..




మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 8 :–డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో కొనసాగించాలనే సంకల్పంతో, నియోజకవర్గంలో అడుగుపెట్టిన జననేత యువ దళపతి ప్రముఖ పారిశ్రామికవేత్త కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు నానావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను దంతాలపల్లి మండల కోఆర్డినేటర్ మూడవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండలంలోని తూర్పు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో నానవత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు పండ్లను పంపిణీ చేశారు. కొద్ది కాలంలోనే ప్రజల మనసులను గెలుచుకున్న నాయకుడు భూపాల్ నాయక్ అని కొనియాడారు. అనంతరం దంతాలపల్లి ప్రభుత్వ వైద్య హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు డాక్టర్ సమక్షంలో పండ్లను పంపిణీ చేయడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు తాజా పనులను పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. స్వచ్ఛంద సంస్థ వాళ్లు, ప్రముఖులు ప్రభుత్వ హాస్పిటల్ లో తమ జన్మదినాని జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వ హాస్పిటల్లో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బానోత్ బాలాజీ నాయక్,బానోత్ యాకుబ్ నాయక్,ప్రవీణ్, ఉపాధి హామీ కూలీలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మాతృత్వ రక్షణపై అవగాహన సదస్సు



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 08:– తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'సేఫ్ మదర్ హుడ్' సురక్షిత మాతృత్వం అంశంపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయం నుండి ప్రసవం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందని, ఏప్రిల్ 11 వరకు ఆరోగ్య అంశాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్, కాల్షియం మాత్రలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు జరుగుతాయని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, పి. హెచ్.ఎన్.ఓ మంగమ్మ, సూపర్ వైజర్ ఆచార్యులు, స్టాఫ్ నర్సులు పద్మ, చైతన్య, ఏ.ఎన్.ఎంలు ఝాన్సీ, నాగమణి, ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నలుగు పాఠశాలల కు డెస్క్ బెంచెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు





కామారెడ్డి, 8 ఏప్రిల్ ( ప్రజాదర్బార్ ): కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కె. వెంకటరమణారెడ్డి గారు తమ నియోజకవర్గ పరిధిలో రామారెడ్డి మండలం లోని అన్నారం, రెడ్డిపేట, రెడ్డిపేట తాండ, మద్దికుం ట ఉ న్నత పాఠశాలలకు మొత్తం 215 డ్యూయల్ డెస్క్ బెంచెస్ దానం చేశారు. అన్నారం ఉన్నత పాఠశాలకు 50, రెడ్డిపేట ఉన్నత పాఠశాలకు 90, రెడ్డిపేట తాండ ఉన్నత పాఠశాలకు 50, మద్దికుం ట ఉన్నత పాఠశాలకు 25 డెస్క్‌లు. ఈ కార్యక్ర మం గ్రామీణ విద్యార్థుల చదువుకు గట్టి మద్దతు గా మారింది. రామారెడ్డి మండల విద్యాశాఖ అధికా రులు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ డెస్క్‌లు పాఠశాలల్లోని మౌలిక సదుపాయాల ను బలోపేతం చేస్తాయి. విద్యార్థులు ఇప్పుడు మరింత సౌకర్యవంతంగా చదువుకోగలరు. అని పేర్కొన్నారు. ఈ నలుగురు గ్రామాల సర్పంచులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు ఎమ్మెల్యే గారిని శాలినంగా అభినందించి, వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రెడ్డిపేట గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యం కోసం 90 డెస్క్‌లు దానం చేయడం అపారమైన సేవ అని కొనియాడారు. ఇది మా గ్రామంలో విద్యా వాతా వరణాన్ని మార్చిపెడుతుంది" అన్నారు. అలాగే, అన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, 50 డెస్క్‌లతో మా విద్యార్థులు ఇక సౌకర్యంగా క్లాస్ లు ఎంచుకోవచ్చు అని తెలిపారు. ఎమ్మెల్యే కు ఆనందంగా ధన్యవాదాలు అని ప్రకటించారు. మద్దికుంట, రెడ్డిపేట తాండ గ్రామాల్లోని తల్లిదండ్రు లు ఈ దానాన్ని స్వాగతించారు. ఇలాంటి సహకా రాలు మా పిల్లల భవిష్యత్తును రక్షిస్తాయి. అంటూ వారు ఆనందం వ్యక్తం చేశారు. కామారెడ్డి నియోజ కవర్గంలో విద్యా అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి స్థానికుల్లో మరింత ఆకర్షణ కలిగిస్తోంది. ఈ డెస్క్‌లు త్వరలో పాఠశాలల్లో ఇన్‌స్టాల్ చేసి, విద్యార్థులు ప్రయోజనం పొందేలా చూస్తారు. రామారెడ్డి మండలంలో ఇటీవలి కొన్ని నెలల్లో ఎమ్మెల్యే చేతిలో జరిగిన విద్యా సంబంధిత కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చదువు మరింత బలపడేలా చేస్తున్నాయి. స్థానికులు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలకు ఆశలు వెల్లుబోవడంతో, రాజకీయ నాయకుల పాత్ర గురించి చర్చను రేకెత్తిస్తున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



రంగారెడ్డి 8 ఏప్రిల్ (ప్రజాదర్బార్):– షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో 13వ వార్డు బీఆర్ఎస్ యువనాయకులు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పెరుగుతున్న వేసవి తీవ్రతలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సేవే తమ లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే ప్రయాణికులు చల్లని తాగునీరు పొందుతూ ఉపశమనం పొందుతారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో పట్టణ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, వసంత శ్రీనివాస్, జయలక్ష్మి కిషోర్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, చిన్న యాదగిరి, మాజీ పీఎసిఎస్ డైరెక్టర్ నందిగామ శ్రీనివాస్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, చెట్ల జంగయ్య, శ్రీనివాస్, జుట్టు బాలరాజ్, పిట్టల నరసింహా, గుండు అశోక్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, సుధాకర్, రాజు, కొండె శివకుమార్, వెంకటేష్, మల్లేష్, ముస్తి నరేష్, సందీప్ సింగ్, శ్రీను నాయక్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, చంటి, వంశీ, కొంకళ్ళ అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఈదులపల్లి శ్రీనివాస్



వెల్దండ ,ఏప్రిల్ 8( ప్రజాదర్బార్ :) కాంగ్రెస్ పార్టీ జిల్లా,మం డల కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్య క్షులుగా యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా హరి కిషన్ నాయక్ లను నియమించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ లను శాలు వాతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఈదుల పల్లి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య పుల్లయ్య,ఎండి రషీ ద్,గజినీ శ్రీను లక్ష్మణ్ నాయక్ గోపాల్ రవీందర్ కిషన్ లు పాల్గొన్నారు.

## గౌరి గ్రామంలో తాగునీటి కష్టాలకు చెక్

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 8:జైనూర్ మండలంలోని గౌరి కోలాం గూడా గ్రామంలో నెలకొన్న దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చొరవతో ముగింపు పలికారు. గ్రామంలో కొత్త బోరు బావి తవ్వించడంతో గ్రామస్తులకు తాగునీటి సమస్య నుండి ఉపశమనం లభించింది. గత కొంతకాలంగా గౌరి గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు ఆత్రం సుగుణక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి బోరు బావి తవ్వింపునకు చర్యలు చేపట్టారు. తవ్విన బోరు బావిలో సమృద్ధిగా నీరు లభించడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఇకపై తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆత్రం సుగుణక్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు,ప్రజలు ఉన్నారు.

## అక్షర హై స్కూల్‌పై ఏబీవీపీ తీవ్ర ఆగ్రహం

వట్టిపల్లి, ఏప్రిల్ 08(ప్రజా దర్బార్):వట్టిపల్లి మండల కేంద్రంలోని అక్షర ప్రైవేట్ హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలను పూర్తి సమయంతో నిర్వహిస్తున్నదని ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పాఠశాలలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే నడపాలని ఉన్నప్పటికీ, సంబంధిత పాఠశాలలో ఈరోజు మధ్యాహ్నం 2:00 గంటల వరకు తరగతులు నిర్వహించారని ఆరోపించారు ఇలాంటి స్పష్టమైన నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. స్థానిక ఎంఈఓ కూడా ఈ విషయంపై కళ్ళు మూసుకుని ప్రైవేట్ పాఠశాలలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్షర హై స్కూల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయికృష్ణతో పాటు కార్యకర్తలు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఇకపై కూడా ఇలాంటి పరిస్థితి కొనసాగితే అక్షర స్కూల్ గుర్తింపును రద్దు చేసే వరకు ఏబీవీపీ పోరాటం ఆపదని హెచ్చరించారు.

# వీధివీధినా బెల్ట్ షాపులు.. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.....

**- ప్రోత్సహిస్తున్న వైన్సు నిర్వహకులు- అక్రమంగా రోజుకి లక్షలు గడిస్తున్న వైన్ షాప్ నిర్వాహకులు-బడి ముందు గుడి ముందు అనే తేడా లేకుండా బెల్ట్ షాప్లు నిర్వహణ**




ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 08...(ప్రతినిధి) చింతకాని మండలంలో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారు ముఖ్యంగా బెల్ట్ షాపు లు స్కూల్ వెళ్లేదారిలో మరియు గుడికి వెళ్లే దారిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ విద్యార్థులకు మరియు భక్తులకు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు చెప్తున్నారు.

ప్రోత్సహిస్తున్న వైన్సు నిర్వహకులు

చింతకాని మండలంలో స్థానికంగా మరియు నాగులవంచ గ్రామం లో ప్రభుత్వం ఇచ్చిన లైసెన్సు అధికారికంగా వైన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరా ఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్టాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటు న్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. అందుకుగానూ ఒక్కో బీరుపై , మద్యం బాటిల్‌పై 20 నుంచి 30 వసూలు చేస్తున్నారు. ఈ వసూలు వలన ఒక్కొక్క వైన్ షాప్ కి రోజుకి లక్షల్లో లాభం వస్తుంది, ఇది గవర్నమెంట్ ఖజానాకి భారీగా గండి వేస్తున్నారు,బెల్ట్ షాప్ నిర్వహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాపై రూ.30–50 వసూలు చేస్తున్నారు.

వైన్సుల్లో స్పెషల్ కౌంటర్..

ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధరణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్‌తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ఇక్కడ అన్ని రకాల బ్రాండ్లు బెల్ట్ షాప్ వారికి ఇస్తారు కానీ వైన్ షాప్ వెళ్లిన వ్యక్తి అక్కడ కొన్ని బ్రాండ్లు మాత్రమే అమ్ముతారు ఇదే బ్రాండ్ కావాలంటే బెల్ట్ షాప్ కి వెళ్ళమని వైన్ షాప్ వారే వినియోగదారులకు ఉచిత సలహాలు ఇస్తారు,చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి.

కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు..

ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.వైన్స్ లు రాత్రి 9 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు.




కనిపించని తనిఖీలు

బెల్టు షాపు ఏర్పాటు నిబంధనలకు విరుద్ధమైనని అందరికి తెలిసిన విషయమే కానీ టార్గెట్ ప్రకారం మద్యం అమ్మకాలు జరపాల్సిన బాధ్యత ఎక్సేంజ్ అధికారులది ఈ కారణంగానే కళ్లదుట దుకాణాలు కనిపిస్తున్న అటువైపు దృష్టి సాధించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రైవేట్ వ్యక్తులు అక్రమ తనిఖీలు

వైన్స్ కు సంబంధించిన వ్యక్తులు చట్టవిరుద్ధమైన సోదాలు...

రహదారిపై వ్యక్తులను, వాహనాలను తనిఖీ చేసే అధికారం కేవలం పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు, ఆర్టీఏ సిబ్బందికి మాత్రమే ఉన్నప్పటికీ, చింతకాని మండలంలోని వైన్ షాప్ సిండికేట్ పది మందితో ఒక ప్రైవేట్ సైన్యాన్ని నియమించుకుని అక్రమ సోదాలకు దిగింది. వారందరూ ఖమ్మం నగర శివార్లలోని అల్లిపురం క్రాస్ రోడ్, వెంకటాయపాలెం రోడ్, రామకృష్ణపురం క్రాస్ రోడ్, మత్కేపల్లి క్రాస్ రోడ్ మరియు కొనిజర్ల క్రాస్ రోడ్ సమీపంలోని రహదారుల పక్కన కాపు కాస్తూ, ప్రయాణికులను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీని గురించి అడిగినప్పుడు, ఏమైనా మద్యం సరఫరా అవుతోందో లేదో తనిఖీ చేస్తున్నామని వారు సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా ఎక్సేంజ్ అధికారులు స్థానిక పోలీసులు మత్తు వీడి అక్రమ తనిఖీలపై చర్య తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## దుకాణాదారులకు నోటీసులు



దండేపల్లి,ఏప్రిల్ 8(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం గూడెం పుణ్యక్షేత్రంలో మద్యం, మాంసం విక్రయిస్తున్న దుకాణదారులకు అధికారులు బుధవారం హెచ్చరిక నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయ పరిసరాల్లో మద్యం, మాంసాహార విక్రయాలపై అధికారులు కఠిన నిబంధనలు విధించారు. క్షేత్రానికి ప్రతిరోజూ వందలాది మంది భక్తులు వస్తున్న దృష్ట్యా, ఆలయ పవిత్రతను కాపాడాలని దుకాణదారులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్ ప్రసాద్, ఎస్ఐ తహసీనోద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భూమన్న, పంచాయతీ సెక్రటరీ నాగరాజులు ఉన్నారు.

ఫోటో రైటప్ : దుకాణాదారునికి నోటిస్ అందిస్తున్న అధికారులు.

## రాష్ట్ర స్థాయి పోటిలకు గుడిరేవు విద్యార్థుల ఎంపిక.

దండేపల్లి, ఏప్రిల్ 8(ప్రజా దర్బార్) : రాష్ట్ర స్థాయి పోటీలకు దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న తెలిపారు. రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాలకు విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో బొమ్మన ఆద్విక, రెండో స్థానంలో బొంగురాల మాన్వి నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూపలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్యామల, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితశాస్త్రంలో పప్పుల అశోక్ కు పీహెచ్.డీ.



పటాన్ చెరు, ఏప్రిల్ 8, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్– ముఖ్యంగా ఫ్రేమ్ వర్క్–ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ ఇంటర్ విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు లపై శిక్షణ

కొమరం భీం ఆసిఫాబాద్ జీలా ఫోటోగ్రాఫర్ ఏప్రిల్ 8(ప్రజాదర్బార్)గిరిజన సంక్షేమ బాలికల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినిలకు మర్చి 30 నుండి ఏప్రిల్ 10 తేది వరకు ఇంటర్ ర్షిప్ కార్యక్రమం భాగంగా వృత్తి విద్య కోర్సులపై శిక్షణ తరగతులు ప్రారంభించగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల ఆసిఫాబాద్ ప్రిన్సిపాల్ అరుణశ్రీ మాట్లాడుతూ 2026 సంవత్సరం లో విద్యార్థులు పుస్తకాల జ్ఞానానికి పరిమితం కాకుండా వృత్తి విద్య తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఆసిఫాబాద్ మండల కేంద్రం లో గల మన కంప్యూటర్ రొమ్స్ ఇన్ఫోటెక్ లో విద్యార్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందుతున్నారు వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యం సాధించడం వల్ల విద్యార్థినిలకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది అన్నారు నేటి సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం చాలా ముఖ్యం అని అన్నారు శిక్షణ అనంతరం విద్యార్థినిలకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్వరి తో పాటు అధ్యాపకులు. స్రవంతి మయూరి భద్రకాళి విద్యార్థినిలు అంజలి సహన సాక్షి. చిన్నారి తదితరులు పాల్గొన్నారు




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా,

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 8,గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ బస్తీతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కైసర్ నగర్లో నూతనంగా నిర్మించిన రోడ్డును పరిశీలించడంతో పాటు స్థానికంగా నెలకొన్న మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సరఫరా లాంటి సమస్యలను స్థానికులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కైసర్ నగర్తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో పర్యటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ప్రైవేట్ అపార్ట్మెంట్లకు దీటుగా సకల సౌకర్యాలను కల్పిస్తూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత నాయకులు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని అందులో భాగంగా ఇప్పటికే సేవరేజ్ మేనేజ్మెంట్ సమస్యతో పాటు వీధి దీపాల నిర్వహణ సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి చేస్తానన్నారు. మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు గతంలో మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కైసర్ నగర్ బాచుపల్లి లింక్ రోడ్డును ఏర్పాటు చేయడంతో పాటు కైసర్ నగర్ బస్తిని అభివృద్ధి పరిచామని, అభివృద్ధిలో భాగంగా నేడు కైసర్ నగర్ బస్తీ రోడ్డును నిర్మించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కైసర్ నగర్ తో పాటు కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, టు బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వేణు, ముఖ్య సలహాదారులు షేక్ సాజిద్ చౌష్, ఎండి.ఆతిక్ రెహ్మాన్, బ్రహ్మానాయుడు, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సయ్యద్ షఫీ, కోశాధికారి ఎస్. ఏ.ఖయుమ్, స్థానిక నాయకులు పరుశ శ్రీనివాస్ యాదవ్, విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, తారా సింగ్, సాయిబాబా, మామి, అజయ్ గుప్తా, నయీమ్, మసూద్, నవీన్, తురియా నాయక్, కిషోర్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సురేష్, చిన్నా బాబు, నగేష్, చిన్నా, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్, ఆసిఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు,

## 10 శాతం ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

**-మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించిన బిజెపి నాయకులు. -భూములకు అధికారులు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి- లేనిపక్షంలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధం.**



కొత్తూరు, ఏప్రిల్ 08 (ప్రజా దర్బార్): ప్రభుత్వానికి చెందాల్సిన పది శాతం ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని బిజెపి మాజీ ఎంపీటీసీ అమడ పురం నర్సింలు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు చారి బుధవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింలు గౌడ్, నాగరాజు చారి లు మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ పరిసర ప్రాంతాలలో అనుమతులతో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్రభుత్వానికి అందాల్సిన పది శాతం భూములను తక్షణమే అధికారులు రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. వెంచర్ల లోని పది శాతం భూములు భవిష్యత్తులో ప్రజల అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు మున్సిపల్ శాఖ అధికారులు వెంచర్లలో ప్రభుత్వానికి అందజేసిన పది శాతం భూముల కు ఫెన్సింగ్ లేదా ప్రహరీ గోడలు నిర్మించాలని వారు కోరారు భూములు అన్యాక్రాంతమైతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిజెపి నాయకులు ఏనుగు విజయ భాస్కర్ రెడ్డి, కోస్గి మల్లేష్, పిట్టల శేఖర్ గౌడ్,సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు

## ఘనంగా ప్రధానోపాధ్యాయుని పదవీ విరమణ

జిన్నారం, ఏప్రిల్ 08 (ప్రజాదర్బార్): చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా సేవలందించిన షకీర్ హుస్సేన్ 29 ఏళ్ల సుదీర్ఘ విద్యా సేవల అనంతరం బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. 1997లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా తన సేవలను ప్రారంభించిన షకీర్ హుస్సేన్ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంలో విశేష పాత్ర పోషించారు. విద్యను సులభతరం చేసిన ఆయన బోధన శైలి అందరి ప్రశంసలు అందుకుంది. ఆయన వద్ద విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైంది. డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు, ఆధునిక సైన్స్ ప్రయోగశాల స్థాపన వంటి చర్యల ద్వారా విద్యా ప్రమాణాలను పెంచారు. ఆయన నాయకత్వంలో పాఠశాల వరుసగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శ విద్యాసంస్థగా నిలిచింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై షకీర్ హుస్సేన్ ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదోడి కళ్ళల్లో ఆనందమే మా ప్రభుత్వ లక్ష్యం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.





కొత్తూరు, ఎప్రిల్ 08 (ప్రజా దర్బార్): ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీపరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో యిచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసిందని అయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చీర, సారె అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచులు ఏనుగు జనార్దన్ రెడ్డి, కావలి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పెద్దపురం కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వన్నాడ శివశంకర్ గౌడ్, నాయకులు కూన శివకుమార్ గౌడ్, గండేటి రాములు, సిహెచ్ సురేష్, పాశం కృష్ణ, అబ్దుల్ గన్ని భాయ్, పీర్ల గూడెం గోపాల్ గౌడ్, ఏనుగు సుఖేందర్ రెడ్డి, రేనట్ల దేవేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టియుహెచ్ తనిఖీలు పారదర్శకంగా జరగాలి

## -టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా దర్బార్) : జెఎన్టియుహెచ్ తనిఖీలు పారదర్శకంగా జరగాలని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే ఫామ్ 16, 26 ఏఎస్ పరిశీలన చేయాలని అన్నారు. ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో అర్హత లేని ప్రిన్సిపల్ ఉన్నారని జెఎన్టియుహెచ్ చెప్పిందని, అలాంటప్పుడు కళాశాలల తనిఖీలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అర్హత లేని ప్రిన్సిపల్ ల కళాశాలల జాబితాను జెఎన్టియుహెచ్ యూనివర్సిటీ వెబ్సైట్లో బహిర్గతం చేయాలని అన్నారు. పలు కళాశాలలో అధ్యాపకులకు జీతాలు లేవు, తనిఖీలు ఎట్ల చేస్తారు? అధ్యాపకుల పేస్లిప్స్ ని, ఏడాది బ్యాంక్ స్టేట్మెంట్స్ ని పరిశీలన చేస్తే వాస్తవాలు బయటికి వస్తాయని అన్నారు. 7వ వేతన సంఘ జీతాలు చెల్లిస్తున్నామని టిఏఎఫ్ఆర్సికి, జెఎన్టియుహెచ్ కి అఫిడవిట్ లు సమర్పిస్తారని, కానీ కనీస జీతాలు కూడా చెల్లించడం లేదన్నారు. ఏఐసిటీఈ నిబంధనల ప్రకారంగా అమలు చేయాల్సిన వేతన సంఘ జీతాలు అమలు కావడం లేదన్నారు. అధ్యాపకులు ఫామ్ 16, ఫామ్ 26 ఏఎస్ పరిశీలన చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అన్నారు. చాలా కాలేజీలో అధ్యాపకులకు నిబంధనల ప్రకారంగా గ్రాట్యుటీ ఆక్ట్ 1972 ప్రకారంగా చెల్లించాల్సిన గ్రాట్యుటీ అమలు చేయడం లేదన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలన చేయడం లేదన్నారు. ఆయా యూనివర్సిటీలు, బోర్డులు దాటవేసే దోరనీలో పని చేస్తున్నాయని అన్నారు. ఏఐసిటిఈ నిబంధనల ప్రకారంగా అధ్యాపకులకు గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ ఉండాలని తెలియజేస్తుందని అన్నారు. కానీ 90 శాతం కాలేజీలో అది అమలు కావడం లేదన్నారు. దానితో అధ్యాపకులకి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పలు కాలేజీలో తంబ్ ఫ్యాకల్టీ వాళ్లే ఎక్కువగా ఉన్నారని, వారి వల్ల పనిచేస్తున్న అధ్యాపకులకు పని భారం పడుతుందని అధ్యాపకులు వాపోతున్నారని అన్నారు. పలు కాలేజీల్లో అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేదని తెలంగాణ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982, సెక్షన్-79 అమలు కావడంలేదన్నారు. అది అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారని అన్నారు. ఏఐసిటిఈ నిబంధనల ప్రకారంగా ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో 1:2:6 అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలన్నింటిపై జేఎన్టీయూహెచ్ పూర్తిగా పరిశీలన చేసి అధ్యాపకులకు, విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తనిఖీలను పారదర్శకంగా చేయాలన్నారు.

# ఇసుక కొరతతో అభివృద్ధి పనులకు బ్రేక్

## -ప్రజల్లో పెరుగుతున్న అసహనం



జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్: ఏప్రిల్ 8: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, సిర్పూర్, లింగాపూర్ మండలాల్లో ఇసుక కొరత తీవ్రంగా మారి అభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సిసి రోడ్ల పనులు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక లభ్యత లేకపోవడం వల్ల నిర్మాణ పనులు పూర్తిగా స్థంభించిపోవడంతో ప్రజల్లో అసహనం రోజురోజుకీ పెరుగుతోంది. ట్రాక్టర్ యజమానులు చేపట్టిన సమ్మెకు ప్రజలు మద్దతు తెలుపుతూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇక "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా ఇసుక బుకింగ్ ప్రక్రియ మరింత క్లిష్టంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక కోసం ఇంటి రసీదు, ఆధార్ కార్డు సమర్పణతో పాటు పంచాయతి కార్యదర్శి, తహసిల్దార్ అనుమతులు పొందడానికి వారం రోజుల సమయం పడుతుండటంతో పనులు మరింత ఆలస్యమవుతున్నాయి. ఈ విధానం సాధారణ ప్రజలకు భారంగా మారిందని వారు వాపోతున్నారు. ధరల విషయంలో కూడా స్పష్టమైన అసమానతలు కనిపిస్తున్నాయి.

పొరుగు మంచిర్యాల జిల్లాలో ట్రాక్టర్ ఇసుక రూ.400కే లభిస్తుండగా, ఇక్కడ రూ.775 వరకు వసూలు చేయడం అన్యాయమని ట్రాక్టర్ యజమానులు ఆరోపిస్తున్నారు. అధిక ధరలు, కఠిన నిబంధనలతో తమకు తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఇసుక సరఫరాను సులభతరం చేసి, ధరలను నియంత్రించాలని ప్రజలు, ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు. లేకపోతే అభివృద్ధి పనులు మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మాల సురేష్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న: అయిజ బిఆర్ఎస్ నాయకులు



అయిజ ఏప్రిల్ 08(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్లాస్ పూరం రోడ్డులో నూతన గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రిపోర్టర్ మాల మునిస్వామి ఆహ్వానం మేరకు, మాల సురేష్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గిర్ని వెంకటేష్, అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, యువ నాయకులు (స్నేహ టిఫిన్ సెంటర్) ఆంజనేయులు, బిఆర్ఎస్వి మాజీ టౌన్ అధ్యక్షులు నరేష్, నాయకులు షేక్షావలి, మాల రవి, మాల తాయప్ప, మాదాసు నరసన్న తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు రిపోర్టర్లు రామకృష్ణ మరియు అనిల్ కూడా పాల్గొన్నారు.

# లాభసాటి పంటలు మేలు

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్08(ప్రజాదర్బార్) రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు ఉద్యానవన పంటల సాగును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ఉద్యానవన పంటలు సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటలకు ప్రభుత్వ ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆరబెట్టిన పసుపు పంటను, ఫామాయిల్ పంటను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు ఫ్యాన్లను అమర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక తరగతిని సందర్శించి సబ్జెక్టు బోధనపై కలెక్టర్ ఉపాధ్యాయుడిని అడిగి తీసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ల్యాబరేటరీ, ఇన్వార్డ్ రోగుల గదిని, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి అంచనాలను రూపొందించి సమర్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ లబ్ధిదారుకు సూచించారు. అనంతరం అన్నసాగర్ ప్రీ ప్రైమరీ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. పిల్లలకు ఇచ్చే యూనిఫామ్, స్టేషనరీ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు డిఇఓ రేణుకాదేవి, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, శాఖ అధికారి తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ సాజిద్, ఏఈ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు..

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్





జన్నారం, ఏప్రిల్ 08 (ప్రజాదర్బార్) జన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైంది. మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె గ్రామానికి చెందిన పలువురు కీలక నేతలు, ప్రజాప్రతినిధులు బుధవారం ఉట్నూర్‌లో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ప్యాక్స్ మాజీ చైర్మన్ అల్లం రవి, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ అల్లం వెంకటరాజం, కానగంటి రాజన్న, కోడి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించగా.. పెరిక సంఘం జన్నారం మండల అధ్యక్షులు కానుగంటి శివలింగు నేతృత్వంలో ఈ భారీ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారు గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మామిడి శెట్టి విలాస్ (ఉప సర్పంచ్) మామిడి శెట్టి మౌనిక (వార్డు సభ్యురాలు) మగ్గిడి సురవ్వ (వార్డు సభ్యురాలు) కోడి పుష్పలత--ఏషు (వార్డు సభ్యురాలు) రడపక నరేష్ (వార్డు సభ్యుడు) తీగుట్ల లింగన్న, మగ్గిడి రమేష్, పంచేర్పుల మహేష్, పంచేర్పుల రాజేష్, పంచేర్పుల రవి, కొట్టే తిరుపతి, తోకల రాజన్న, మామిడిశెట్టి పుల్లయ్య, సబ్బు నర్సయ్య, ముత్తె రవి తదితరులు ఉన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు - ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా రంజక పాలనను చూసి ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరామని, భవిష్యత్తులో ప్రజల అభివృద్ధి కోసం, పార్టీ విజయం కోసం నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు

# రైతు బజార్ లో అన్ని వసతులు కల్పిస్తాం:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్08(ప్రజాదర్బార్) రైతు బజారులో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతు బజార్ లో విక్రయదారులకు సౌకర్యవంతంగా ఉండేలా దిమ్మెలు నిర్మించి షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బజారులో రోడ్లు, మంచి నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి పారిశ్రామికవాడలో కార్మికుల లేమి

## వంట గ్యాస్ సమస్యతో కార్మికుల వలసలు

జిన్నారం, ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్); గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి, గడ్డపోతారం పారిశ్రామిక వాడల్లో కార్మికుల కొరత తీవ్రంగా మారింది. పరిశ్రమల యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు పనులు నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో ఎక్కడ చూసినా "వాంటెడ్ హెల్పర్స్" బోర్డులు కనిపిస్తున్నాయి. ఇక్కడ ఉన్న పరిశ్రమలలో ఎక్కువ శాతం కార్మికులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులే. అయితే ఇటీవల వంట గ్యాస్ సిలిండర్ల కొరత పెరగడంతో ఈ వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ అందుబాటులో లేకపోవడం వల్ల రోజువారీ వంట చేసుకోవడమే కష్టంగా మారడంతో చాలామంది కార్మికులు స్వగ్రామాలకు వెళ్లిపోతున్నారు. దీంతో పరిశ్రమలలో పనులు దెబ్బతింటున్నాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కార్మికుల కొరతతో పూర్తిస్థాయిలో ఉత్పత్తి నిర్వహించలేకపోతున్నాయి. కొంతమంది కాంట్రాక్టర్లు పనులు వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద పరిశ్రమలు మాత్రం తమ కార్మికులను నిలుపుకునేందుకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ వంటశాలలు, ఎలక్ట్రిక్ స్టౌలు వంటి ఏర్పాట్లు చేస్తున్నాయి. అయితే ఈ సౌకర్యాలు అన్ని పరిశ్రమలకు సాధ్యం కాకపోవడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. కార్మికులు లేకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో ఆర్థిక నష్టాలు కూడా పెరుగుతున్నాయని యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వలస కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని పరిశ్రమల యాజమాన్యాలు కోరుతున్నాయి. ముఖ్యంగా మినీ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పెంచడం, సబ్సిడీతో అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటే కార్మికులు ఇక్కడే కొనసాగేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి ఇలాగే కొనసాగితే పారిశ్రామిక కార్యకలాపాలు మరింత మందగించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే కార్మికుల వలసలు పెరిగి పరిశ్రమలు మూతపడే పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు.



# ఇక కల్యాణ లక్ష్మీ తో బంగారం

## ప్రతిపక్షాల విమర్శలకు రేవంత్ సర్కార్ చెక్

### తులం బంగారం పథకంపై ప్రభుత్వం అప్డేట్.. అమలు అప్పటినుంచే..



కొత్తూరు, ఏప్రిల్ 08 (ప్రజా దర్బార్): తులం బంగారం పథకం ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని గత కొంతకాలంగా ప్రతిక్షాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటినా ఆ పథకంపై క్లారిటీ ఇవ్వడం లేదు. దీంతో ప్రతిపక్షాల నుంచి విమర్శల దాడి ఎక్కువవుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించింది. మహిళలకు తులం బంగారం పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గత ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు తులం బంగారం అందిస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఈ హామీ ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చి రెండేళు దాటినా ఆ పథకంపై రేవంత్ సర్కార్ ముందడుగు వేయడం లేదు. కనీసం దాని అమలుపై ఎలాంటి ప్రకటన ఇప్పటివరకు చేయలేదు. దీంతో తులం బంగారం పథకం ఎప్పుడు అమలు చేస్తారంటూ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. పదే పదే ఆ అంశాన్ని గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి క్లారిటీ ఇచ్చింది.

**త్వరలోనే పథకం అమలు**

త్వరలోనే తులం బంగారం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటన చేశారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, త్వరలో కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు స్పష్టతిచ్చారు. ఐదేళ్ల పదవీకాలంలోపు ప్రతీ హామీని అమలు చేస్తామని తెలిపారు. అధికారంలోకి రాగానే మెజార్టీ హామీలను నెరవేర్చామని, మిగతావి కూడా త్వరలోనే అమలు అవుతాయన్నారు. పథకాలన్నీ అమలు చేశాకే ప్రజల వద్దకు వెళ్తామని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ అబద్దపు హామీలు ఇచ్చిందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, తాము అలాంటివి ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షాలు తప్పుడ్రోవ పట్టించాలనే ప్రవర్తిస్తున్నాయని శ్రీధర్ బాబు విమర్శించారు.

**100 శాతం నెరవేరుస్తాం..**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ 100 శాతం నెరవేరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలు అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలను ఎలా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కులు ప్రతిపక్షాలకు బాగా తెలుసన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు.త్వరలో కల్యాణ లక్ష్మి తోపాటు తులం బంగారం పథకాన్ని అమలులోకి తెచ్చే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమన్వయం చేసుకుంటూ కేబినెట్ మంత్రులందరూ ముందుకెళు తున్నామని శ్రీధర్ బాబు అన్నారు.

# కాసుల కోసమే కాంట్రాక్టర్ల పనులా..?

# నాణ్యత ప్రమాణాలు పాటించరా.. ?

**-వెంకటాపురంలో సిసి రోడ్లు పోశారు సరే...!! నీళ్లు ఎవ్వరు పోయాలి..?-కాంట్రాక్టర్ చేతులు దులుపుకోవడంతో జిపి ట్రాక్టర్ తో జిపి సిబ్బంది నీళ్లు కొడుతున్న వైనం. -పట్టించుకోని కాంట్రాక్టర్.. మున్నాళ్ల ముచ్చటే రోడ్డు అవుతుందని ప్రజలు ఆగ్రహం.**



తొర్రూరు రూరల్ ప్రతినిధి (ఆర్సి ఇంచార్జ్ పుష్ప) ఏప్రిల్ 08 (ప్రజాదర్బార్): మహాబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు మూడు నెలల ముచ్చట గానే రోడ్డు అవుతుందని... కాంట్రాక్టర్లు డబ్బులు సంపాదించుకో వడానికి పనులు చేస్తారా రోడ్డు పనుల్లో నాణ్త ప్రమాణాలు పాటించరా...? అని గ్రామ యువకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ రోడ్డు పోసి చేతులు దులిపేసు కోవడంతో జిపి ట్రాక్టర్ తో జిపి సిబ్బందితో నీళ్లు కొట్టిస్తున్నారు. గ్రామంలోని చెరువు కట్టపై మరియు కొండ యాకన్న గల్లీలో ఇటీవల సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. అయితే, రోడ్డు పోసిన తరువాత అవసరమైనన్ని రోజులు నీళ్ల పోయాల్సి ఉండగా.. నీళ్ల పోయకపోవడంతో రోడ్డు నాణ్యత దెబ్బతింటుందని గ్రామ యువకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్డుకు నీళ్ల పోయడం చాలా ముఖ్యమని, అలా చేయకపోతే రోడ్డు త్వరగా పగుళు పడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. కానీ కాంట్రాక్టర్ ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్డు పనులను సరిచేయాలని, కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కొండ యాకన్న గౌడ్ అన్నారు. సిసి రోడ్లు వేసిన కాంట్రాక్టర్ మినిమం ఎన్ని రోజులు నీరు పోయాలో అన్ని రోజులు నీరు పోయాల్సి ఉండగా సిసి రోడ్డు పోయడం పూర్తి కాగానే కాంట్రాక్టర్ చేతులు దులుపుకొవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచి కానీ ఈ విషయంపై పట్టించుకోని పిలిపించి నీరు పోయించాల్సి ఉండగా జిపి ట్రాక్టర్ తో జిపి సిబ్బందితో నీళ్లు పోయించడమేమిటని ప్రశ్నించారు. సీసీ రోడ్డు పోసి గ్రామంలో సిసి రోడ్డు పోసి కనీసం నీరు పోయకుండా చేతులు దులుపుకున్న ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేసి కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను యాకన్న కోరారు.



# గర్భిణి బాలింతల ఆరోగ్య పరిరక్షణకు

# ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం




భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 8. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో మూడవ రోజు "సేఫ్ మదర్ డే" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. గర్భధారణ తర్వాత ప్రతి గర్భిణీకి సమయానికి వైద్య సేవలు అందించడం, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా తల్లి-బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా వెంటిలేటర్లు, సీటీ స్కాన్ యంత్రాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా ప్రారంభించనున్నామని వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా ప్రజలు వైద్యసేవలకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య శాఖ అధికారి మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిలర్లు, వైద్యులు, బాలింతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల అంగన్వాడి పాఠశాలలో

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సొంత ఖర్చులతో చిన్నారులకు ప్లేట్స్,స్లేట్స్ అందజేసిన బిజెపి నాయకులు.**

కొత్తూరు, ఎప్రిల్ 08 (ప్రజా దర్బార్): అంగన్‌వాడీ కేంద్రంలో ఆట, పాటలు, చిలిపి చేష్టలతో మనసు దోచిన చిన్నారులు ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారని బిజెపి పార్టీ మండల సెక్రెటరీ వన్నం శ్రీనివాస్ అన్నారు.బుధవారం కొత్తూరు మండలంలోని పెంజర్లలో అంగన్వాడిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చేశారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తో కలిసి సొంత ఖర్చులతో బిజెపి మండల కార్యదర్శి వన్నం శ్రీనివాస్, ఇంద్ర సేనా రెడ్డి చిన్నారులకు ప్లేట్స్,స్లేట్స్ అందజేశారు.ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,హై స్కూల్ హెడ్మాస్టర్ రఘుపతి రెడ్డి, ప్రైమర్ స్కూల్ హెడ్మాస్టర్ సరోజ,అంగన్వాడి టీచర్ జ్యోతి, అనురాధ,వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె

# చేపట్టిన తెలంగాణ విద్యుత్ ఆర్టీజన్స్ ఉద్యోగులు

**--పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఉద్యోగుల ఆవేదన**

జగిత్యాల, ఏప్రిల్08,(ప్రజాధర్బార్) రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ జేఏసీ సూచనలతో జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ ఆర్టిజన్స్ ఆన్ మ్యాన్ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా విద్యుత్ డివిజన్ కార్యాలయం ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించిన ఉద్యోగులు, విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్స్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించారు.

టీజీఎస్పీడీసీఎల్ లో అన్ మాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని, 2026 పిఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో 2016 డిసెంబర్ 4 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తూ, ఇప్పటికీ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్నవారిని ఆర్టిజన్స్ గా గుర్తించాలని కోరారు. విద్యుత్ సంస్థలు బ్రిటిష్ కాలం నాటి విధానాలే కొనసాగుతున్నాయని పాలకులు, ప్రభుత్వాలు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీఓ నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.




# వన్నగూడెంలో ప్రజాప్రతినిధులను

# కలిసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మర్రిగూడ, ఏప్రిల్ 08:ప్రజాదర్బార్ శివన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పర్యటించి స్థానిక ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల రంగారెడ్డి నివాసంలో మాజీ సర్పంచ్ చిట్యాల యాదగిరిరెడ్డితో కలిసి ఎమ్మెల్సీని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, శివన్నగూడెం గ్రామంలోని ప్రజాప్రతినిధులను కలుసుకుని రాబోయే మే డే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.కార్మికుల హక్కుల కోసం జరుపుకునే మే డేను ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే ఏప్రిల్ 1 నుండి ఇంటింటికి సిపిఐ చేపడుతున్న ఉద్యమాలకు చేయూతగా ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని అభ్యర్థించారు. మే డే సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లో కార్మికులు, కూలీలు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు బిక్షంరెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, గ్రామశాఖ కార్యదర్శి బొల్లం యాదయ్య, నల్లబోతు కొమురయ్య, అయితగోని వెంకటయ్య, గునగోని శీను, ముడిగ నరసింహ, ఊరిపక్క యేసు గోల్కొండ రాధమ్మ నున్నగోపుల పెద్దులు పొగాకు ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కీలక పాత్ర

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 8. ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడి కృషి చేస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు సెక్టార్ పరిధిలోని గుడాడుపల్లి గ్రామంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం టీచర్లు శారద అమ్మక్కల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం విద్యాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవి,వార్డు మెంబెర్ మాజుత ,కారోనర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీలో ఊషన్నపల్లి పాఠశాల పిల్లల గెలుపు

## -- గ్రామ సర్పంచి రేకుల జ్యోతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాల పంపిణీ






కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 08(ప్రజాదర్బార్):ఫ్యాక్ట్ సంస్థ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఆన్లైన్ రాష్ట్రస్థాయి తెలుగు నీతి పద్యాల పోటీలో పెద్దపల్లి జిల్లా,కాల్వశ్రీరాంపూర్ మండలం,ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థినిలు తోట ఆరూహి,పొన్నాల శ్రీనిధిలు అత్యంత ప్రతిభ కనపరిచి విజయం సాధించారు.పాఠశాల నుంచి విద్యార్థినిల నీతి పద్యాల వీడియోలను పోటీకి పంపించామని,ఈ పోటీలో 150 మంది పోటీ పడగా,ఊషన్నపల్లి పాఠశాలకు చెందిన పిల్లలిద్దరు రాష్ట్ర స్థాయి పోటీలో విజయం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు.పోటీలో గెలుపొందిన వీరిద్దరి నగదు,ప్రశంస పత్రాలను ఆన్లైన్లో సంస్థ నిర్వాహకులు యేభూషి సతీష్ కుమార్ పంపించగా,బుధవారం గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు ప్రోత్సాహక నగదుతో పాటు ప్రశంసా పత్రాలను పాఠశాల పిల్లలకు అందజేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ఫ్యాక్ట్ సంస్థ గత నెల 30వ తేదీ వరకు 3 విభాగాల్లో రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీలకు నామినేషన్లు కోరగా,తోట ఆరూహి,పొన్నాల శ్రీనిధిల వీడియోలను ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పంపించారు.ఆన్లైన్ లో రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీలో ఊషన్నపల్లి పాఠశాల చిన్నారులు తోట ఆరూహి,పొన్నాల శ్రీనిధి విజయం సాధించడం పట్ల ఎంఈఓ సిరిమల్ల మహేష్,ఎంపీడీవో రామ్మోహన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు,ఉప సర్పంచ్ మేడి అశోక్,వార్డు సభ్యులు ఆవుల సునీత,ముస్కు కుమార స్వామి,కూస లత,ముస్కు అంజయ్య,చంచల వనిత,ముస్కు స్రవంతి,పాఠశాల చైర్ పర్సన్ పెండ్లి స్వరూప,సభ్యులు,అధికారులు,ప్రజా ప్రతినిధులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి,గోపిశెట్టి సుప్రియ,బండారి సరిత,అధికారులు,సీఆర్పీలు,ఎమ్మార్సీ సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు,మహిళా సంఘాల సభ్యులు,యువజన సంఘాల నాయకులు,సభ్యులు,పలువురు హర్షం వ్యక్తం చేసి,పిల్లలిద్దరిని అభినందించారు.పాఠశాల పిల్లలకు పోటీలు నిర్వహించి,వారిని ప్రోత్సహిస్తున్న ఫ్యాక్ట్ జమ్మికుంట యాజమాన్యానికి ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆన్ లైన్ నీతి పద్యాల పోటీలో నేను ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా హెడ్మాస్టర్ సమ్మయ్య సార్ పద్యాలు ఎలా పాడాలో చక్కగా నేర్పించారు.ఐదారు రోజుల పాటు పద్యాలు పాడడం గురించి అభ్యాసం చేయించారు.నీతి పద్యాల వల్ల అనేకమైన మంచి విషయాలు చక్కగా నేర్చుకున్నాను.వాటినిప్పుడు నిత్య జీవితంలో అమలు చేస్తున్నాను.మా పెద్ద సారు చెప్పిన తెలుగు భాష బోధన విధానాన్ని బట్టి నాకు తెలుగు భాషపై ఎక్కువ మక్కువ ఏర్పడింది.

-పొన్నాల శ్రీనిధి,5వ తరగతి

రాష్ట్ర స్థాయిలో గెలుపొందడం గర్వంగా ఉంది:లి

నీతి పద్యాల పోటీలో రాష్ట్ర స్థాయిలో గెలుపొందడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఊషన్నపల్లిలో చదవడం నేను అదృష్టంగా భావిస్తున్నాను. పాఠ్య పుస్తకాలతో పాటు అనేక విషయాలను మాకు మా ఉపాధ్యాయులు చక్కగా నేర్పిస్తున్నారు.నవోదయ,గురుకుల వంటి పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయిస్తున్నారు.మా పెద్ద సారు సమ్మయ్య నీతి పద్యాలను చక్కగా నేర్పించారు.పద్యాలు పాడడంలోని మెలకువలను నేర్పించారు. అభినయంతో,రాగయుక్తంగా పాడేలా తర్ఫీదు నిచ్చాడు.రాష్ట్ర స్థాయి నీతి పద్యాల పోటీలో గెలుపొందడం గర్వంగా ఉంది.

-తోట ఆరూహి, 5వ తరగతి

పాఠశాల పిల్లలకు వివిధ పాఠ్యాంశాలను చక్కగా బోధించడం, అవగాహన పరుచడంతో పాటు వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. పిల్లల్లో ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీసేందుకు వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.పాఠశాల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రయోజనం కోసం ప్రాథమిక స్థాయి నుంచి నవోదయ,సైనిక్ స్కూల్,గురుకుల,స్పోర్ట్స్ స్కూల్,ఆదర్శ పాఠశాలల పరీక్షల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం.పిల్లలు ఇంగ్లిష్ లో మాట్లాడేందుకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను నిర్వహిస్తున్నాం.వారికి చక్కని చేతి రాతను నేర్పిస్తున్నాం.వెనుక బడిన పిల్లల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ,పాఠశాల పిల్లల్ని అన్ని అంశాల్లో అద్భుతంగా తీర్చి దిద్దుతున్నాం.ఊషన్నపల్లి పాఠశాల నుంచి ఇద్దరు బాలికలు రాష్ట్ర స్థాయి నీతి పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉంది. వారిని అభినందిస్తున్నాను. ఈర్ల సమ్మయ్య,ప్రధానోపాధ్యాయుడు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

## - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి-టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి ఎమ్మెల్యే ల ఆదేశాలతో బాధిత కుటుంబాలకు చేయూత.



తొర్రూరు రూరల్ ఏప్రిల్ 08 (ప్రజాదర్బార్): పేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేనారెడ్డిలు బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన పులుగుజ్జా అనూష(25),ఎర్రబోయిన లింగయ్య (90),బొంత రాజు(30)లు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం 3 బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యం, ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున రూ.9 వేల రూపాయలు నగదు అందజేశారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.పేద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సదాకర్, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, హరిపరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 1వ వార్డు మెంబెర్ తోట అశోక్, 4,6వ వార్డు సభ్యులు రామగిరి రమ సురేష్, వల్లపు సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకటరెడ్డి, చిరబోయిన కృష్ణ యాదవ్, వల్లపు రాఘవులు, లింగన్న, పనికర కొమురయ్య, దాసరి సాగర్, మహంకాల సంపత్, శనిగరం శివశంకర్, వెంకన్న, మురళి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గద్దల పరశురాములు, గ్రామ యూత్ అధ్యక్షులు గద్దల మధుకర్, వెంకన్న, లింగన్న, నాగన్న, ప్రశాంత్, ముకేశ్, మురేష్, సాగర్, రామకృష్ణ, యర్రం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యం కుటుంబంతో పాట సమాజ అభివృద్ధికి ఎంతో కీలకం

## జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో-ప్రజాపాలనలో భాగంగా జనరల్ ఆసుపత్రిలో విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమం.




మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 08 (ప్రజాదర్బార్): తల్లి ఆరోగ్యం పిల్లలతో పాటు కుటుంబానికి మరియు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, సురక్షిత ప్రసవం, తల్లి–శిశు సంక్షేమం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భధారణ ప్రారంభ దశలోనే నమోదు చేసుకొని, నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. కనీసం నాలుగు సార్లు ఆంటెనాటల్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా గర్భధారణలో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఔషధాలు, పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని, దీనివల్ల తల్లి మరియు శిశువు ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆసుపత్రులు సమగ్ర సదుపాయాలతో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తల్లి–శిశు మరణాల శాతాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కంబాలపల్లి, మల్యాల గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలను 102 అంబులెన్స్ వాహనాల ద్వారా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తీసుకువచ్చి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్తపరీక్షలు, బీపీ పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయిల పరిశీలన, మరియు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. అలాగే పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, మరియు ప్రసవానికి ముందు, తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. గైనకాలజిస్టులు డాక్టర్ రాధిక, డాక్టర్ శశి జోష్ణ మాట్లాడుతూ గర్భిణీలు 12 వారాల లోపు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. 28 వారాల వరకు ప్రతి నెల, 28 నుండి 36 వారాల వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి, 36 వారాల తరువాత ప్రతి వారం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను ముందుగానే గుర్తించడానికి అవసరమైన రక్తపరీక్షలు, స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, తగిన విశ్రాంతి తీసుకోవడం, ఆసుపత్రి ఎంపిక చేసుకోవడం చాలా అవసరమని వివరించారు. కుటుంబ సభ్యులు కూడా గర్భిణీలకు మద్దతుగా ఉండి, అవసరమైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లే విధంగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్లు డాక్టర్ వీరన్న, డాక్టర్ కరుణాకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సాగర్, హెల్త్ ఎడ్యుకేటర్లు కె.వి.రాజు, గీత, శారద, హెచ్ఈఓలు లోక్య, స్వామి, అనిల్ కుమార్, హరినాథ్ ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ మున్సిపాలిటీలో ఎలాంటి పర్మిషన్ లేకుండా చేపల పెంపకం ప్రభుత్వ భూమిలో

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా దర్బార్, మున్సిపాలిటీ లోనే వెంకటేశ్వర స్వామి దేవాలయ వెనక భాగంలో ఉన్నటువంటి మాజీ పట్వారి పొలంలో చేపల పెంపకం జరుగుచున్నది చేపల పెంపకం జరగడానికి మున్సిపల్ పర్మిషన్ చేపల మత్స్యశాఖ పర్మిషన్ ప్రభుత్వ భూములలో కాకుండా సొంత భూములను ఆయనను కచ్చితంగా మున్సిపల్ పర్మిషన్ తీసుకోవాలి ఎలాంటి పర్మిషన్ లేకుండా తమ ఇష్టానుసారంగా కొందరు స్థానిక వ్యాపారస్తులు సహాయంతో హైదరాబాద్ నుండి వచ్చినటువంటి ఒక కాంట్రాక్టర్ వారిని స్థానిక వ్యాపారస్తులు కలిసి తమ ఇష్టానుసారంగా లక్షల కొలది వ్యాపారం చేస్తూ మున్సిపల్ కు మున్సిపల్ అభివృద్ధికి పన్నులు ఎగగొట్టి కోట్లాది రూపాయలు దండుకుంటున్న స్థానిక మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్య తీసుకోవడం లేదని అక్కడి ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఆరోపిస్తున్నారు అక్కడే ప్రజలకు ఉపయోగపడే మిషన్ భగీరథ ట్యాంకు ఆక్రమించుకొని ఆ ట్యాంక్ దగ్గరికి పనివారు వెళ్లకుండా గేటుకు తాళం వేసుకొని తమ ఇష్టానుసారంగా చేపల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న సంబంధిత మున్సిపల్ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తకుండా కాలయాపన చేస్తూ అనేక రకాలుగా ఆమనగల్లో గాంధీ చౌక్ నుంచి రహదారిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా షాపులను నేర్పించుకోను చున్నారు నిర్మించినటువంటి కాలువను మూసివేసి దానిపైన బెడ్ వేసి షాపుల నిర్మాణం నిర్మాణ కార్యక్రమం జరుగుతున్న పూర్తి అయినను రాకపోకలకు ఇబ్బంది కలిగిన ను మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్య తీసుకోవడం లేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు అదేవిధంగా సంబంధిత మున్సిపల్ అధికారులు వార్డు అధికారులు నామ మాత్రం మాత్రం విధులు నిర్వహిస్తూ ఎదురు నిర్వహిస్తూ ప్రభుత్వానికి పన్నులు రాకుండా పర్మిషన్ తీసుకోకుండా పన్నులు ఎగగొట్టి చేసుకుంటున్నా నిమ్మకు నీరు ఎత్తకుండా ప్రభుత్వ అధికారులు విధి నిర్వహణ చేస్తున్నారని మున్సిపల్ అన్ని వార్డులలో నాణ్యమైనటువంటి పనులు చేయడం లేదని తాత్కాలిక పనులు నిర్వహిస్తూ ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల ద్వారా ప్రజల కొరకు అంతర్గత కాలువ నిర్మాణాలు సీసీ రోడ్ల నిర్మాణాలు నాసిరకంగా పనులు చేస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ పాలకమండలి ఏర్పడినను ఎవరు నాణ్యమైనటువంటి పనులు నాసిరకం పనులు చేస్తున్న ఎవరు దాని తనిఖీ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు కాబట్టి ఇకనైనను మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ జరిగే అభివృద్ధి పనులు తనిఖీ చేసి మున్సిపల్ కు వచ్చే పన్నులను కచ్చితంగా మున్సిపల్ అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా దర్బార్ ఆమనగల్

# అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సీమంతం పాల్గొన్న - కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 8: పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధి షిర్డీ సాయినగర్ సెక్టార్ లోని ఎం ఎల్ ఏ బజార్ అంగన్వాడీ కేంద్రంలో సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీమంతం జరుపుకున్న షేక్ షబానాకు నూతన వస్త్రాలు, మిఠాయిలు ఇచ్చారు విద్యార్థినులకు పల్లి చిక్కీలు, చిన్నారులకు బాలామృతం, కోడిగ్రుడ్డు లను కొత్వాల విమలాదేవి పంపిణి చేశారు. చంటి పిల్లలకు భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు పి నాగమణి, జి పద్మ, పి రాజ్యలక్ష్మి, ఆర్ పి యాటా అరుణ, కాంగ్రెస్ నాయకులు ఎస్ కె ఖాజామియా, సయ్యద్ కరీమ్, బూసి శ్రీను, మామిళ్ళ మోహనరావు, యాటా నాని తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడమే ప్రభుత్వం లక్ష్యం

## కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ ఎర్రోళ్ల జగన్.



కొత్తూరు, ఏప్రిల్ 08 (ప్రజా దర్బార్):ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు.బుధవారం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా శ్యామ్ సుందర్ రెడ్డి, ఎర్రోళ్ల జగన్ లు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,కార్యదర్శి. గౌస్,వార్డు సభ్యులు,మంద మాధవి,కావలి రమాదేవి,డి,శారద,ఆర్ రాములు,అర్బాస్,గ్రామస్తులు కుమ్మరి రమేష్,సిద్ధార్థ రెడ్డి, కుమ్మరి పోచయ్య. ఎం. రాజేందర్ రెడ్డి. కుమ్మరి పోచయ్య. ఎం ప్రవీణ్ రెడ్డి,మంద కుమార్,ఎలుక శ్రీకాంత్ రెడ్డి, బుచ్చయ్య లబ్ధిదారులు కమ్మరి కృష్ణ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యం -- ప్రజారోగ్య వ్యవస్థకు అద్దం





## - ఆరోగ్యకరమైన తల్లి,ఆరోగ్యకరమైన కుటుంబం,బలమైన సమాజానికి పునాది
## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**"ఆరోగ్యకరమైన తల్లి -- ఆరోగ్యకరమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది" అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద మూడో రోజు జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమ వర్క్ షాప్ ను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యం అనేది కేవలం ఆరోగ్య సూచిక మాత్రమే కాకుండా,ప్రజారోగ్య వ్యవస్థకు అద్దం పడుతుందని పేర్కొన్నారు .అందువల్ల ఇది కేవలం గణాంకాల పరిమితి కాదని,సమగ్ర అభివృద్ధికి సూచికగా భావించాలన్నారు.గత రెండు దశాబ్దాల కాలంలో భారతదేశంలో మాతా–శిశు మరణాల తగ్గింపులో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, ఇంకా మెరుగైన చర్యలు అవసరమని తెలిపారు.జిల్లా స్థాయిలో మాతా–శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీలను త్వరగా గుర్తించడం ,సమయానికి వారికి నాణ్యమైన సేవలు అందించడం ప్రధానమన్నారు.ప్రతి గర్భిణీ మహిళను ప్రారంభ దశలోనే నమోదు చేయడం,నియమిత గర్భధారణ పరీక్షలు (ూచీజ), హీమోగ్లోబిన్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, పోషకాహార సలహాలు,ఐరన్, ఫోలిక్ ఆమ్ల మాత్రలను సరఫరా చేయడం తప్పనిసరిగా ఉండాలని సూచించారు.రక్తహీనత, రక్తపోటు,గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్‌సీ,సీహెచ్‌సీ స్థాయిలో సమర్థంగా గుర్తించాలన్నారు.జనని సురక్ష యోజన,జనని శిశు సురక్ష కార్యక్రమం,లక్ష్య (ఝఎంఫ్రఋ) వంటి పథకాలు తల్లి–శిశు ఆరోగ్య సేవలను విస్తరించాయని, ఇవి ప్రతి ఆరోగ్య కేంద్రంలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.గర్భధారణ నుంచి ప్రసవం వరకు,అలాగే ప్రసవానంతర కాలం వరకు నిరంతర సేవలు (జశీఙఅఅబబఎ శీట ఝతీవ) అందించడం అత్యంత ముఖ్యమన్నారు.ప్రసవం తర్వాత తొలి 48 గంటలు అత్యంత కీలకమైనవి అయినందున ఆ సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.అదే విధంగా తల్లి ఆరోగ్య పర్యవేక్షణ,తల్లిపాలు పట్టడం,కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు.తల్లీబిడ్డలు మెరుగైన వైద్య సేవలు పొందేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషణ,ప్రసూతి సేవల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.మాతృ మరణాలను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గర్భిణీకి సమయానుకూలంగా వైద్య పరీక్షలు, అవసరమైన పోషకాహారం, టీకాలు అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ప్రజలు వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు.ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని మరింతగా పెంచాలన్నారు. అలాగే ప్రజలకు సాధారణ ప్రసవాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అన్ని పీహెచ్సీలు, సీహెచ్సీలలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.జిల్లాలో ప్రసూతి మరణాలు,పిల్లల మరణాలు ఎక్కడా కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో లేబర్ రూంలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలో తల్లి ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెంచి,సురక్షిత మాతృత్వం సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మాతా–శిశు సంరక్షణపై, పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ అమలు, సాధారణ ప్రసవాల పెంపు,పోషకాహారం, తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్యాధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు,డీసీహెచ్ఎస్ నరేందర్ శర్మ,జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం,డీడబ్ల్యూఓ కోదండరాములు,ప్రోగ్రామింగ్ అధికారి డా.శ్రీ హర్ష,గైనకాలజిస్ట్ లు డా. సునీత,డా.అపర్ణ,డిప్యూటీ డీఎంహెచ్ఓలు, వైద్యాధి కారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఓటీపీ లేకుండానే గ్యాస్ బుకింగ్‌లు... ఎలా సాధ్యం?

## - గోడకొండ్లలో గందరగోళం -- బాధ్యులు ఎవరు? ప్రజల ప్రశ్నలు మిన్నంటుతున్నాయి!




**చింతపల్లి, మార్చ్ 08 (ప్రజాదర్బార్):**చింతపల్లి మండలం గోడకొండ్ల వెంకటేశ్వర్ నగర్ మాల్ గ్రామంలో గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవహారం తీవ్ర అనుమానాలకు దారితీస్తోంది .వినియోగదారులకు ఎలాంటి ఓటీపీలు రాకపోయినా, వారి పేర్లపై సిలిండర్ బుకింగ్‌లు నమోదవుతుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. మర్రిగూడలో ఉన్న భరత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ ఘటనలు జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లిన వినియోగదారులకు "మీ సిలిండర్ ఇప్పటికే బుక్ అయింది" అనే సమాధానం రావడం మరింత అనుమానాలకు తావిస్తోంది."ఓటీపీ లేకుండా బుకింగ్ ఎలా జరుగుతోంది? వినియోగదారుల అనుమతి లేకుండా ఎవరు బుకింగ్ చేస్తున్నారు? ఇది సాంకేతిక లోపమా? లేక అక్రమాలా?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు తెలియకుండానే బుకింగ్‌లు జరగడం వల్ల గ్యాస్ సరఫరా వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మధ్యవర్తులు లేదా డీలర్ సిబ్బంది వినియోగదారుల




వివరాలను దుర్వినియోగం చేస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనను చిన్న విషయంగా తీసుకోలేమని గ్రామ ప్రజలు హెచ్చరిస్తూ ఇది వినియోగదారుల హక్కులపై దాడి. వెంటనే దర్యాప్తు చేసి నిజాలు బయటపెట్టాలి" అని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు అమలు చేయాలని ప్రజాదర్బార్ దిన పత్రిక ద్వారా ప్రజలు కోరుతున్నారు. అలాగే వినియోగదారుల మొబైల్ నంబర్లు, ఓటీపీ వ్యవస్థ సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# KTK OC-2 ప్రాజెక్ట్ 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 8.** భూపాలపల్లి ఏరియాలోని ఖుఖ రాజ–2 ప్రాజెక్ట్ నందు 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఇంటర్ ఏరియా ఫస్ట్ ఎయిడ్ కాంపిటిషన్స్ ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమం కన్వీనర్ ూ. సాయిప్రసాద్ , ఐ+వీ (ూూూ), =+–1 ఏరియా, కో–కన్వీనర్ డా. ఖ. ఉదయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్, ఏరియా హాస్పిటల్ =+–1, మరియు మెంబర్ +. మధు బాబు , ూవీ, +ఐఖ–2 ×అఎ, =+–1 ఏరియా తనిఖీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో ఫస్ట్ ఎయిడ్ కాంపిటిషన్స్ నిర్వహించి, వారు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారని ప్రశంసించారు. గనిలో ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించడంలో ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఎంతో ముఖ్యమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ఐ.శ్యామ్ సుందర్ గారు, గని ప్రాజెక్ట్ ఇంజనీర్ కృష్ణయ్య




, గని మేనేజర్ శ్రీ బోయిన రమాకాంత్ గారు, గని సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఎ. శివ కుమార్ గారు, అలాగే అధికారులు వీణ. నజీర్ , ాఖ కాలేషా,గని పిట్ ఇంజనీర్ూ. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గనుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఫస్ట్ ఎయిడ్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగికి అవసరమని పేర్కొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది..

## - వైద్య, ఆరోగ్య చేతుల మీదిగా అవార్డు



**దుబ్బాక, ఏప్రిల్ 08(ప్రజా దర్బార్)**దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు అంతర్జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని సూపరిండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ అన్నారు. బుధవారం దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... దుబ్బాక ఆస్పత్రిలోని అన్ని విభాగాల డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఆరోగ్య శ్రీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అందరి కృషి పట్టుదల సహకారంతో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి మూడు రకాల అవార్డులు రావడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న రాజకీయ నాయకులకు మరియు ప్రింటింగ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరు పేరున అందరికి ధన్యవాదములు. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బందికి అభినదనలు ప్రభుత్వం నుండి మరింత సహకరం అందిస్తే మోకాళ్ళ చిప్పల మార్పిడితో పాటు కంటి ఆపరేషన్లు ఆస్పత్రిలో చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

# మాటలకే పరిమితమైన బిజెపి నాయకుల పనులు ...

## - ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోని కొమురెల్లి రైల్వే స్టేషన్ - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**కొమురవెల్లి ఏప్రిల్ 08(ప్రజాదర్బార్)** :కొమురవెల్లి రైల్వే స్టేషన్ పనులు పూర్తి అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదని బిజెపి నాయకులు మాత్రం మాటలకే పరిమితమయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగానే కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు పనులు ప్రారంభమైనాయని తెలిపారు. రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం తమ పార్టీ సర్పంచుల తీర్మాన లెటర్ ని రైల్వే శాఖ రీజినల్ మేనేజర్, గత స్థానిక ఎంపీకి వినతి పత్రాలు అందించిన పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. బిజెపి నాయకులు గత స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల సమయంలో ప్రారంభిస్తామని పదే పదే చెప్తూ ఇక్కడ




ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి ఇటు ప్రజల భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ నువెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, చేర్యాల కొమరవెల్లి మండల కార్యదర్శులు బండ కింద అరుణ్ కుమార్, తాడూరు రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, ఆముదాల రంజిత్ రెడ్డి, కానుగుల రాజు, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు గాలికొదిలేసిన ఐటీసీ యాజమాన్యం

## -కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 8**:రెండు వారాలుగా కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రిలేదీక్షలు చేపట్టినా ఐటీసీ యాజమాన్యం ఆ సమస్యలను గాలికొదిలేసిందని, చర్చలకు కూడా పిలవకుండా తాత్సారం చేస్తుందని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో–కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పేషాలు హెచ్చరించారు. బుధవారం రిలేనిరాహారదీక్షలు 14వ రోజుకు చేరుకోవడంతో ఈ దీక్షల్లో తోకల నరేష్, ప్లాంటేషన్ మహిళా కార్మికులు బోళ్ల సమ్మక్క, దార్ల కవిత, పత్రా సుమిత్ర, గంధం సిరిలు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 14 రోజులు పూర్తయినా ఐటీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి పిలుపులేదని, కార్మికుల




సహనాన్ని పరీక్షిస్తే మున్ముందు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఐటీసీ యాజమాన్యం దిగి వచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రిలే దీక్షల్లో జేఏసీ సభ్యులు ఆకిని సర్వేశ్వరరావు, కందాల వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మర్రి వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి...

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్

**కొమురవెల్లి ఏప్రిల్ 08(ప్రజాదర్బార్)** :కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన విబిజిరాంజీ చట్టాన్ని రద్దుచేసి గతంలో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని తప్పస్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ 600 వేతనం చెల్లించి సంవత్సరంలో 200 రోజులు పనిదినాలు కల్పించాలని తెలిపారు. కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో



కార్మికులను ఏకం చేసి ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కానుగుల రాజు, తాడూరి రాజు,నర్సింలు, లకుడబోయిన నర్సింలు,ఈగ రమేష్,కొండపాక ముత్తయ్య, కంకణాల చంద్రం,కంకణాల సుధాకర్,యాదగిరి, గుట్ట బిక్షపతి, కంకణాల చంద్రకళ,కంకణాల యాదమ్మ, ఈగ కవిత,పుట్ట శశిరేఖ, పుట్ట కనకవ్వ, పుట్ట సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ కమిటీ నిర్వహణ..!

## - అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ గాదేపాక రవీందర్

**హుస్నాబాద్ ఏప్రిల్ 8 ప్రజాదర్బార్**హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ కమిటీ సమావేశం 17వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.సమావేశం అనంతరం కేంద్రంలోని గుడ్లు, పాల పౌడర్ ప్యాకెట్లను



పరిశీలించారు. చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కమిటీలో కౌన్సిలర్‌తో పాటు తల్లులు, వీవో ప్రతినిధులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌తో పాటు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# నేడు సీజ్ చేసిన ఇసుకకు బహిరంగ వేలం

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 8**:బూర్గంపహాడ్ మండలంలో నాగినేనిప్రోలు రెడ్డిపాలెంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమంగా నిల్వచేసిన ఇసుక స్టాక్ పాయింట్లలోని 83 ట్రిప్పుల ఇసుకకు గురువారం ఉదయం బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ బహిరంగ వేలం పాట ఉదయం 11 గంటలకు పోలీసు, మైనింగ్ శాఖల సమక్షంలో జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

# గండి హనుమాన్ దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు

**జగిత్యాల జిల్లా** మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామం శ్రీ గండి హనుమాన్ దేవాలయం లో ఆర్. ప్రవీణ్ ూతీ.ూంంర గారి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కింపగా 1,25,635-00 రూపాయలు వచ్చినవి. ఇట్టి కార్యక్రమంలో ఈవో యం విక్రమ్, అర్చకులు మాధవాచారి, చైర్మన్ ఏనుగు రామానుజం, చెన్నూరి సత్తయ్య, గ్రామ సర్పంచ్ కనుగందుల లక్ష్మీ సంజీవ్ గారు, ఉప సర్పంచ్ ఆకుల రాకేష్ గారు, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు మరియు దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# మెగా పీఎన్‌జీ పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

## -నాలుగు మండలాలకు గ్యాస్ సరఫరాపై కలెక్టర్ ఆదేశాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:** భువనగిరి,బీబీనగర్,చౌటుప్పల్,వలిగొండ మండలాల్లో గృహ వినియోగ దారులకు మెగా పీఎన్‌జీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం మినీ మీటింగ్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీఎన్‌జీ అమలు పురోగతిని పరిశీలించారు.జిల్లాలో నాలుగు మండలాలకు సురక్షితంగా,నిరంతరంగా గ్యాస్ సరఫరా కోసం చేపడుతున్న పైప్‌లైన్ పనులపై అధికారులతో చర్చించారు.పనులు అంతరాయం లేకుండా వేగంగా పూర్తి చేయాలని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, భువనగిరి ,చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,మెగా సిటీ గ్యాస్ రిప్రజెంటేటివ్ రమేష్,వంశీ,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,తహసిల్దార్ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో పౌష్టికాహారం నాణ్యతపై కలెక్టర్ దృష్టి

## -చిన్నారులు,గర్భిణీలు,బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:**అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు,గర్భిణీలు,బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు.బుధవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని నిర్వహణ,అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు.కేంద్రంలో నమోదైన పిల్లల సంఖ్య,రోజువారీ హాజరు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన,నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని విచారించి,వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించారు.ఆహార నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేసి,వంటలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని,రోజువారీ విద్యా,వినోద కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో మాట్లాడి ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు.గర్భిణీలు,బాలింతలకు అవసరమైన సేవలు, పౌష్టికాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అంగన్వాడీ కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలపై కలెక్టర్ సమీక్ష

## -భూభారతి,మీ సేవ,ఇసుక రవాణా,ధాన్యం కొనుగోలుపై ఆదేశాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:** జిల్లాలో భూభారతి,ప్రభుత్వ భూములు,సాధా బైనామాలు,మీ సేవ సేవలు,ధాన్యం కొనుగోలు,ఆన్ లైన్ ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష నిర్వహించారు.బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి ద్వారా భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ,రైతులకు పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. భూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సాదా బైనామాల సమస్యలను చట్టపరంగా పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని,సర్ కార్యక్రమం కింద ఓటరు జాబితాలను ఖచ్చితంగా సవరించాలని తెలిపారు.మీ సేవ కేంద్రాల్లో పెండింగ్ లేకుండా సేవలు వేగవంతం చేయాలని సూచించారు.ఆన్ లైన్ ద్వారా ఇసుక రవాణా అమలు చేయాలని,అక్రమ రవాణాను అరికట్టాలని చెప్పారు.అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,కొనుగోలు ప్రక్రియ సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీఓలు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి,తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వంపై జిల్లాలో ప్రత్యేక దృష్టి


## -హెల్త్ వీక్‌లో భాగంగా వైద్య సిబ్బందికి అవగాహన,శిక్షణ కార్యక్రమం




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో హెల్త్ వీక్-డే--3 కార్యక్రమాన్ని "సేఫ్ మదర్ హుడ్ -- కేర్ ఫర్ మదర్,హెల్త్ ఫర్ ఎవ్రీ డే" థీమ్‌తో నిర్వహించారు.కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా వైద్యాధికారులు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు,నర్సింగ్ విద్యార్థులకు అవగాహన శిక్షణ నిర్వహించి,మొత్తం 108 మందికి మార్గదర్శకాలు అందించారు.గర్భిణీ పరీక్షలు,హైరిస్క్ గర్భధారణ నిర్వహణ,అనీమియా నివారణ,శిశు సంరక్షణ,కుటుంబ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక సెషన్ లు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని,సమీప ఆసుపత్రులతో అనుసంధానం చేయాలని సూచించారు.సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా వైద్యాధికారి డా.మనోహర్ మాట్లాడుతూ గర్భిణీలు,శిశువులకు నాణ్యమైన సేవలు అందించడంలో సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,ఆరోగ్య సిబ్బంది,నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి

## -జిల్లా వైద్యాధికారి డా.ఎం.మనోహర్




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:**యాదాద్రి భువనగిరి జిల్లాలో పీసీ--పీఎన్‌డీటీ చట్టం--1994 అమలుపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి డా.ఎం.మనోహర్ అధ్యక్షతన కలెక్టరేట్ మినీ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జిల్లాలోని అల్ట్రాసౌండ్,జన్యు పరీక్ష కేంద్రాల నమోదు,పునరుద్ధరణ,తనిఖీలు,రికార్డుల నిర్వహణపై సమీక్షించారు.చట్ట ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు,పెండింగ్ అంశాలను పరిశీలించారు.అన్ని కేంద్రాలు చట్ట నిబంధనలు కచ్చితంగా పాటించాలని,లింగ నిర్ధారణ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో ప్రోగ్రాం అధికారి డా.ఎల్.యశోద, డా.వై.ఇందిరా మణి, డా.యస్.జ్యోతి,డా.శ్రీదేవి ,డా.నిర్మల ,డా.సుమన్ కళ్యాణ్ ,అరుంధతి,డా.ప్రమీల వైద్యులు, అధికారులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలపై డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ


## -పోషకాహారం,హాజరు,ప్రీ స్కూల్ బోధనపై పరిశీలన



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:** మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు,రామునిగుండ్ల తండాను సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో పోషకాహార నిల్వలు,పిల్లల హాజరు శాతం,గర్భిణీలు,బాలింతలు ఆరోగ్య లక్ష్మీ భోజనం వినియోగంపై పరిశీలించారు.ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాల నిర్వహణపై టీచర్లతో చర్చించి,పిల్లలతో ముచ్చటించారు.తండా సర్పంచ్‌తో మాట్లాడి,నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్స్ హోమ్,సఖి సెంటర్ భవనాలను పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీడీపీఓ శైలజ,సూపర్ వైజర్ లు,టీచర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో దారుణం

## - పిల్లలను పండుగకు ఇంటికి తీసుకు వెళ్లేందుకు వచ్చిన పేరెంట్స్
## - బూతులతో నోరు పారేసుకున్న కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది







**ప్రజాదర్బార్, చివ్వెంల :** మండలం పరిధిలోని ఐలాపురం శివారులో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో దారుణ సంఘటన జరిగింది. పండుగకు ఇంటికి తీసుకు వెళ్లేందుకు వచ్చిన పేరెంట్స్ పై నోరు పారేసుకున్న కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది. గతిలేక తమ స్కూల్లో జాయిన్ చేపించారని పిల్లలను అవమానపరిచి, తన్ని విరగగొట్టిస్తా అని బెదిరించి, సిగ్గులేదు బుద్ధి లేదు అని దుర్భాషలాడిసోషల్ మీడియాలో పెట్టలేని విధంగా బండ బూతులు తిట్టిన నిర్వాహకులు పాఠశాలకు వద్దకు వెళ్లిన పేరెంట్స్ ఇతరులపై ఫోటోలు వీడియోలు తీస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రిన్సిపల్ మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుబాలికల పాఠశాల అని పాఠశాలల్లోకి ఎవరికి అనుమతి లేదని బెదిరింపులకు పాల్పడుతున్న సిబ్బంది పాఠశాలకు వద్దకు వచ్చిన వారిని ఫోటోలు వీడియోలు తీస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరింపుతూ పబ్బం గడుపుతున్నట్లు వెల్లడి. పాఠశాలలో గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్న అవినీతి అరాచకాలు వెలుగులోకి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని, సెక్యూరిటీ మహిళ ఉద్యోగి ప్రిన్సిపాల్ కు నమ్మినబంటని ఆరోపిస్తున్న విద్యార్థులు, పాఠశాలలో జరిగిన అవినీతి అక్రమాలు అక్రమ వసూళ్ల వ్యవహారాలు వెలుగులోకి రాకుండా పేరెంట్స్ పైనే రివర్స్ దాడి చేస్తారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై ఎంక్వయిరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మరియు పిల్లలు కోరుకుంటున్నారు.

# జగదేవపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యల తిష్ట...

## - నిరుపయోగంగా మరుగుదొడ్లు
## - కనీస వసతులు కరువు తాగునీరు, బెంచీలు కరువు
## - పట్టించుకోని అధికారులు, పాలకవర్గం






**జగదేవపూర్ (ప్రజాదర్బార్) ఏప్రిల్ 08** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం ఆరు సంవత్సరాల క్రితం నిర్మించిన బస్టాండ్‌లో సమస్యలు తిష్టవేయడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు నిరుపయోగంగా మారడంతో మహిళలు, వృద్ధులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడంతో పాటు కూర్చునేందుకు బెంచీలు కూడా లేకపోవడం ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. జగదేవపూర్ మీదుగా ప్రజ్ఞాపూర్, గజ్వేల్, హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్, భువనగిరి, యాదగిరిగుట్ట, మెదక్, కొమురవెల్లి, కొండపోచమ్మ తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. అయినప్పటికీ బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు లేకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో బస్సుల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని డ్రైవర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఆర్టిజన్స్ కు ఏపీఎస్బి రూల్స్ ఇచ్చి కన్వర్షన్ ఇవ్వాలి

## - ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు దేవి రవీందర్



**కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 08:**జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా గజ్వేల్ డివిజన్ ఆఫీస్ ముందు ఆర్టిజన్స్ పిస్ రేట్ కార్మికుల సమ్మె కు మద్దతు తెలియజేసిన రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం కార్యనిర్వాహణ అధ్యక్షుడు దేవి రవీందర్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్టిజన్స్ కు ఏపీఎస్బి రూల్స్ ఇచ్చి కన్వర్షన్ ఇవ్వాలని అలాగే అన్మాండ్ వర్కర్స్ ను సంస్థలు విలీనం చేసుకోవాలని చెప్పేసి పీస్ రేట్ కార్మికులకు 11 నెంబర్ జీవో ప్రకారం 30 రోజుల పరిధిలో కల్పించాలని అన్నారు. విద్యుత్ సంస్థల పని చేసినటువంటి ఆర్టిజన్ కార్మికులందరికీ కూడా ఏపీఎస్పీ రూల్స్ ఇవ్వాలని విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వము సంస్థల విలీనం చేసుకుంటునామాని చెప్పి ఎటు కాకుండా చేసినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలలో అనేక సభలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలి కెసిఆర్ ప్రభుత్వంలో కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేసిన విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఆదుకున్న ఘనత కెసిఆర్ దని విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు ఇవ్వాలి

## - పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి





**హుస్నాబాద్ ఏప్రిల్ 9 (ప్రజాదర్బార్ ):**హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి అన్ని నిబంధనలు పాటిస్తూ పర్మిషన్లు ఇవ్వాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పూర్తిగా పరిశీలించిన తర్వాతనే లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునే అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈలను ఆయన విజ్ఞప్తి చేశారు. 2020 సంవత్సరం తర్వాత లేఅవుట్ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన అనధికార వెంచర్లలో పర్మిషన్లు ఇవ్వకూడదని ప్రభుత్వం స్పష్టమైన జీవో జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాంటి లేఔట్లలో ఇండ్లకు అనుమతులు ఇవ్వడం వల్ల ప్లాట్ యజమానుల మధ్య కొలతల తేడాల కారణంగా వివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లి ప్రాంతంలో 860-ూ సర్వే నంబర్లలో ఇదే సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పేరిట రోడ్ల ఆక్రమణలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్లాట్ల కొలతల్లో తేడాలు ఉన్న చోట సర్వేయర్ ద్వారా కొలిచి హద్దులు స్పష్టంగా నిర్ణయించిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలని సూచించారు. సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా ఇండ్లు నిర్మించడం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిబంధనలకు లోబడి మాత్రమే పర్మిషన్లు ఇవ్వాలని బీఎస్పీ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# మోరంపల్లిబంజర్లో చలివేంద్రం ప్రారంభం



**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 8:**మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రధాన కూడలిలో ప్రయాణీకులు, బాటసారుల సౌకర్యార్థం సర్పంచ్ బొర్రా సుభద్ర ఉపసర్పంచ్ పొక్కుల రవితో కలిసి బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణాల నిమిత్తం వచ్చే వారికి, బాటసారులకు, గ్రామస్థులకు మంచినీటిని అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొక్కుల రవితో పాటు పాలకవర్గ సభ్యులు పుల్లారెడ్డి, నాగిరెడ్డి, గ్రామస్థులు, దుకాణదారులు పాల్గొన్నారు.

# మామిడి పండు మేడి పండును పోలిందా....?

## పైకే అందం లోపల అంత మాయేనా...?

## మెరిసేవన్నీ పండ్లు కాదు...!





ఉప్పల్ ,ఏప్రిల్ 8 (ప్రజా దర్బార్):వేసవి కాలం వచ్చింది.మామిడి పండ్లను కొంటున్నారా..?తస్మాత్ జాగ్రత్త.మెరిసేవన్నీ పండ్లు కాదు అనే విషయాన్ని తప్పక గ్రహించాలి.కాల్షియం కార్బైడ్, ఇథెఫోన్ వంటి రసాయనాలను పరిపక్వత కోసం ఉపయోగించి వ్యాపారులు పండిస్తుంటారు. కాల్షియం కార్బైడ్ అనేది అత్యంత ప్రమాదకరమైన రసాయనం. ఇది పండుతో చర్య జరిపి ఎసిటిలిన్ అనేవాయువును విడుదల చేస్తుంది. దీనివల్ల పండ్లు తొందరగా పరిపక్వత చెంది పసుపు రంగులోకి మారుతాయి. ఈ రసాయనాన్ని వాడటం చట్టరీత్యా నేరం అయినప్పటికీ వ్యాపారులు తమ లాభాల కోసంవాడుతూనే ఉంటారు. కానీ ఇది వాడినపండ్లను మనం తినడంవల్ల ఆరోగ్యంలో అనేక దుష్ప్రభావాలు కలుగుతాయి.ఈ విధంగా మగ్గించిన పండ్లను తినడం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి తోపాటు నాడీ సంబంధిత సమస్యలే కాకుండాశ్వాస సంబంధిత సమస్యలు కూడా రావచ్చు.ఇలాంటి పండ్లను తినడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**మరి ఈ పండ్లను గుర్తించడం ఎలా...?**

కృత్రిమంగా పండించిన పండ్లు చూడటానికి పసుపు రంగును పోలి ఒకే విధంగా ఉంటాయి. పైన కాడ నల్లగా ఉంటుంది. పండు కొన్ని చోట్ల గట్టిగాను కొన్నిచోట్ల మెత్తగాను ఉంటుంది. ఈ పండు నీటిలో వేస్తే పైకి తేలుతుంది. అదే సహజ సిద్ధంగా పండిన పండు నుండి స్వచ్ఛమైన సువాసన రావడమే కాకుండా కాయ మొత్తం మెత్తగా ఉంటుంది. ఇది నీటిలో వేస్తే మునుగుతుంది. సహజసిద్ధంగా పండిన పండు ఒకే రంగును పోలి ఉండదు. మామిడి ప్రియులు సీజన్ కి ముందు కానీ సీజన్ ముగిసిన తర్వాత కానీ వాటిని కొనడం మానేయాలి. మామిడి పండ్లను కొనేముందు తగు జాగ్రత్తలు తప్పక పాటించాలని వైద్యులు, సంబంధిత అధికారులు, నిపుణులు సూచిస్తున్నారు. పై విషయాలను పరిశీలించాక మామిడి పండు పైకి అందం లోపల అంతమాయేనా.. మామిడిపండు మేడిపండు సామెతను పోలిందా అనే సందేహం కలుగుతుంది.

# అంగన్వాడిల్లో డిజిటల్ సేవల దిశగా అడుగు

## -- టీచర్లకు స్మార్ట్ మొబైల్స్ పంపిణీ



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 8: అంగన్వాడి కేంద్రాల్లో సేవలను ఆధునికీకరించి మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందజేయడం ద్వారా డిజిటల్ సేవల దిశగా మరో ముందడుగు వేసింది. బుధవారం జైనూర్లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ రావు,గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిడిపిఓ ఇందిర ఆధ్వర్యంలో టీచర్లకు ఆధునిక మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పనితీరును మెరుగుపరచడంలో ఈ మొబైల్స్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, పిల్లల పోషణ,గ్రోత్ మానిటరింగ్, ప్రీ-స్కూల్ విద్య వంటి అంశాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందుతాయని పేర్కొన్నారు. సిడిపిఓ ఇందిర మాట్లాడుతూ ఈ మొబైల్ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించి అంగన్వాడి సేవలను ప్రజలకు మెరుగైన స్థాయిలో అందించాలని టీచర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చిర్లే లక్ష్మణ్ యాదవ్, నాయకులు మెస్రం అంబాజీ రావు,సిర్పూర్ (యు) మండలం పంగిడి సర్పంచ్ ఆత్రం మీరా జాలింషా, సూపర్వైజర్లు,ప్రజాప్రతినిధులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రైతులపై కపట ప్రేమను చూపిస్తున్న మాజీమంత్రి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా దర్బార్) ఏదుల మండల కేంద్రంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సత్యాశీలా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులను కట్టించిన ఘనత ఎంతో ఉన్నదని గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ కమీషన్ ల కోసం కక్కృతి పడి జూన్ 2015 లో జీవో ప్రకారం మాత్మ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ సరిపోదు అని ఏదుల రిజర్వాయర్ పనులు పూర్తయినవని అబద్ధాలు చెబుతూ పెద్ద స్వరంగాలు ఇంకా నీరు రావటానికి ఎంతో డబ్బు అవసరం ఉన్నది ఇల్లు కోల్పోయిన వారితో బండరాయుపాకుల, కొంకలపల్లి గ్రామ రైతులకు తో అన్యాయం చేసిన మీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. మీరు చేసే తప్పుడు మాటలకు సవాల్ చేస్తూ ఆనాడు గొల్లపల్లి చీర్కపల్లి ఇంకా 9 రిజర్వాయర్ నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వాటిలో కేవలం పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ మాత్రం ప్రభుత్వం ద్వారా ఆమోదం రాలేదని మిగతా వాటికి అనుమతులు పొందామని మాజీ మంత్రి మాట్లాడిన వీడియోని వినిపించారు. మీరు ఎక్కడ ఏ అవకాశం ఉంటే అక్కడ కమిషన్లను నొక్కటానికి ప్రయత్నం చేసిన వ్యక్తివి ఇక్కడ కూడా గుట్ట ప్రాంతానికి 58 ఎకరాల భూమిని పార్టీ నాయకుల పేరుపై పట్టా పొలాలు రైతుబంధు వ్రాయించుకొని లబ్ధి పొందేలా చేసిన వాటిని ఆదారలతో సహా చూపించారు. అక్కడ స్థానిక సర్పంచులు మాట్లాడుతూ మాజీ మంత్రిపై ప్రశ్నిస్తూ రైతుల కోసం మీ మీరు చెప్పే మాటలను మేము నమ్మి మోసపోయామని తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమందికి మల్లన్న సాగర్ ప్రాజెక్టుల కింద 13 లక్షల నష్టపరిహాన్ని ఇస్తే ఇక్కడి ప్రజలకు మాత్రం 5 లక్షల లోపు ఇచ్చి నష్టపరిచింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చెరువులోని మట్టిని గుట్టల ప్రాంతంలో ఉన్న మట్టిని ఇసుకను తరలించి కార్యకర్తలు చేతివాటం చూశారని తప్పు పట్టారు. నేడు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ ఎలాంటి తప్పు చేయని ఎమ్మెల్యే పైన మాట్లాడటం కరెక్ట్ కాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఐ సత్యా రెడ్డి, సుఖేందర్ రెడ్డి, పర్వతాలు యాదవ్, చంద్రన్న, బి రవి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి






## ... బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి

తాండూరు ఏప్రిల్ 8( ప్రజా దర్బార్): తాండూర్ పట్టణం లో సర్వే నంబర్ 111లో ప్రభుత్వ విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమి జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు ఆధ్వర్యంలోఆర్డీవో, తహసిల్దార్ కమిషనర్లకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 111లో ప్రభుత్వ విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమిపై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందని ఈ నిర్మాణం పేరుతో పాఠశాల స్థలాన్ని కూడా అక్రమంగా ఆక్రమించడం జరుగిందని. ఇది కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్నది ప్రభుత్వ భూమి మరియు పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజా ప్రయోజనాలకు, విద్యా వ్యవస్థకు మరియు చట్టాలకు విరుద్ధంగా ఉందని పిర్యాదులో నివేదించామని ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ మరియు పాఠశాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్షాద్, జావిద్, యోగానంద్, అనిల్, నాయకులు సంతోష్ గౌడ్, రుద్రుపాటిల్, నాయకులు ఏజాజ్ తదితరులు ఉన్నారు.

# కెమికల్ ట్యాంకర్ పేలి వ్యక్తి మృతి

## - రోడ్డుపై వెళ్తున్న కారు ధ్వంసం
## - భారీ శబ్దం రావటంతో చుట్టుపక్కల ప్రజలు పరుగులు





మునిపల్లి ఏప్రిల్ 8 : ఓ ట్యాంకర్ కు వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంకర్ పేలినా . ఘటనలో వెల్డింగ్ చేస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి స్థానికులు , ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎన్గేపల్లి గ్రామానికి చెందిన ఫరీద్ అనే వ్యక్తి గత కొంతకాలంగా మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో వెల్డింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.
అయితే బుధవారం ఓ ట్యాంకర్ కు వెల్డింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్యాంకర్ పేలింది. దీంతో వెల్డింగ్ చేస్తున్న ఫరీద్ (32) కు తీవ్ర గాయాలు కావడంతో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా టాంకర్ పేలడంతో చుట్టుపక్కల భారీ శబ్దం రావడంతో సమీపాన ఉన్న జనం పరుగులు తీశారు. పక్కనే ఉన్న రేకుల షెడ్లు ధ్వంసం అయ్యాయి. ట్యాంకర్ మొత్తం భాగాలుగా విడిపోయి చిందరవందరగా చుట్టుపక్కల ఎగిసి పడ్డప్పటికీ ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కానీ రోడ్డుపై వెళ్తున్న ఓ కారు, లారీకి తాకి అద్దాలు ధ్వంసమైనట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## .. అధ్యక్షునిగా రవీందర్ యాదవ్





ఇల్లందు, ఏప్రిల్ 8(ప్రజా దర్బార్): ప్రజా ప్రశ్నించే గొంతుకప్రెస్ క్లబ్ నూతన కమిటీని మాజీ గౌరవ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణ్, లీగల్ అడ్వైసర్ దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నరేంద్రుల అను బాబు, అధ్యక్షులుగా పెద్దబోయిన రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కదారినటరాజ్, ఉపాధ్యక్షులుగా షేక్ సలీం, కాపు సురేష్, కార్యదర్శి గా జహరాభీ, కోశాధికారిగా దొడ్డ రాజు, సహాయ కార్యదర్శులుగా ఈర్ల రవి కుమార్, దనకొండ రవి, కార్యవర్గ సభ్యులుగా పబ్బు శివ, సెంసాని వెంకటేష్, పబ్బు సురేష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. నూతన కార్యవర్గాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన

## - డీన్ సహా ముగ్గురి సిబ్బంది సస్పెన్షన్





మేడిపల్లి,ఏప్రిల్08(ప్రజా దర్బార్) : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పర్వతాపూర్‌లో ఉన్న ఆరోరా యూనివర్సిటీలో విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఎంబీఏ మొదటి సంవత్సరం కొత్తగా చేరిన పలువురు విద్యార్థినులకు డీన్‌తో పాటు అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది అసభ్యకర సందేశాలు పంపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ విషయం బయటకు రావడంతో ఆగ్రహానికి గురైన తోటి విద్యార్థులు సంబంధిత సిబ్బందిపై దాడికి దిగినట్లు సమాచారం. దాడి అనంతరం డీన్,సిబ్బంది మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా మాపై కేసులు పెడతారా అంటూ విద్యార్థులు యూనివర్సిటీ వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ఈ క్రమంలో యాజమాన్యం దాడి చేసిన విద్యార్థులపై కూడా చర్యలు తీసుకునే ప్రయత్నం చేయగా, విషయం తెలిసిన విద్యార్థి సంఘాలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి యూనివర్సిటీకి చేరుకుని అధికారులతో చర్చలు జరిపారు. విద్యార్థులపై చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అసభ్యంగా ప్రవర్తించిన సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.దీంతో దిగొచ్చిన యూనివర్సిటీ యాజమాన్యం డీన్‌తో పాటు ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేయడంతో పాటు విద్యార్థులపై తీసుకోనున్న చర్యలను కూడా ఎత్తివేసింది.

# ఐలాపూర్ భూముల్లో హైడ్రాకు అడుగుపెట్టే హక్కు లేదు

## - హైకోర్టు న్యాయవాది ముఖిమ్ - పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



పటాన్ చెరు, ఏప్రిల్ 8, (ప్రజాదర్బార్): బడుగు బలహీనవర్గాల భూములపై కన్నేసిన రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో దోపిడీకి పాల్పడుతుందని హైకోర్టు న్యాయవాది ముఖిమ్ అన్నారు. హైడ్రాపై ధ్వజమెత్తిన న్యాయవాది ముఖీమ్ మాకు అనుకూలమైన డిక్రీ ఉందని రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులు ఐలాపూర్ భూములలో ప్రవేశించే హక్కు లేదన్నారు. ఐలాపూర్ భూముల్లో హైడ్రా అధికారులు తమ వాహనాలతో నిత్యం తిరుగుతూ గ్రామస్తులను ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖీమ్ ఆరోపించారు. కోర్టు పరిధిలో ఉన్న ఐలపూర్ భూములపై డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన అమీన్ పూర్ రెవెన్యూ అధికారుల చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు. సంవత్సరం క్రితం ఐలాపూర్ రాజగోపాల్ నగర్ పేరుతో నూతనంగా ఏర్పడిన సొసైటీ హైడ్రా అధికారి రంగనాథ్ తో కలిసి ఐలాపూర్ భూములలో భారీ భూకుంభకోణానికి తెరలేపినట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని త్వరలోనే ఆ గుట్టు రట్టు చేస్తామని ముఖీమ్ అన్నారు. ఐలాపూర్ భూముల వ్యవహారంలో రిట్ అప్పీల్ పెండింగ్ ఉందని రిట్ అప్పీల్ ద్వారా హైడ్రా అధికారులు ఐలపూర్ భూముల్లోకి ప్రవేశించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ హైడ్రా అధికారి రంగనాథ్ జోక్యం తగదని హైడ్రా తన నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎవరూ హైడ్రాకు భయపడవద్దని న్యాయస్థానాలు మనకు రక్షణ కవచంలా ఉన్నాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఐలాపూర్ భూముల రైతుల పక్షాన గళం వినిపించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఐలాపూర్ భూముల వ్యవహారంలో హైడ్రా, రెవెన్యూ అధికారులు నిబంధనలకు అనుగుణంగా సంయమనంతో పనిచేసే విధంగా ఆయా శాఖలను కట్టడి చేయాలని గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేయకుండా కేసులు తుది తీర్పు వచ్చేంతవరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. కోర్టు పరిధిలో లేని వివాదాస్పదం కాని భూముల వ్యవహారంలోకి హైడ్రా, రెవెన్యూ, రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకోవద్దని ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి, సూచన చేశారు. రైతులకు ఉండే చట్టబద్ధమైన హక్కులను హైడ్రా కాలరాయొద్దని ఆ భూములలో వ్యవసాయం, నిర్మాణాలు చేసుకునే హక్కులు వారికి ఉంటాయని ప్రభుత్వాన్ని ఉద్దేశించి రైతుల తరపున హితవు పలికారు. హైడ్రా పరిధిని ప్రశ్నిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థ పని చేస్తుందా లేదా అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని కోరారు. హైడ్రా తన పరిధి మించి వ్యవహరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో దానిని అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలో ఉన్నదని అన్నారు. హైడ్రా తన పరిధిని విస్మరించి వ్యవహరించదానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నంటి ఉన్నదని వినిపిస్తున్న ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకతను నిరూపించుకునే అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గౌరి గ్రామంలో తాగునీటి కష్టాలకు చెక్

## -డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క చొరవతో బోరు బావి



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 8: జైనూర్ మండలంలోని గౌరి కోలాం గూడా గ్రామంలో నెలకొన్న దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చొరవతో ముగింపు పలికారు. గ్రామంలో కొత్త బోరు బావి తవ్వించడంతో గ్రామస్తులకు తాగునీటి సమస్య నుండి ఉపశమనం లభించింది. గత కొంతకాలంగా గౌరి గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు ఆత్రం సుగుణక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి బోరు బావి తవ్వింపునకు చర్యలు చేపట్టారు.తవ్విన బోరు బావిలో సమృద్ధిగా నీరు లభించడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఇకపై తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆత్రం సుగుణక్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు,ప్రజలు ఉన్నారు.

# గురుకులంపై ఆరోపణలు సత్యదూరం

## - విద్యార్థుల సంక్షేమం విషయంలో రాజీ లేద





**కౌడిపల్లి ఏప్రిల్ 08 ; (ప్రజాదర్బార్)**మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం పరిధిలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో తరుచు మీడియాలో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని రీజినల్ కో ఆర్డినేటర్ గంగారామ్ నాయక్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ పాఠశాలను రీజినల్ లెవల్ కమిటీతో తనిఖీ చేసి.. విద్యార్థులందరితో మాట్లాడారు. నిధుల దుర్వినియోగం జరిగనట్టుగా వస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. విద్యార్థుల్లో క్రమ శిక్షణ లోపించిన విషయాన్ని గుర్తించామని, వారికి తగిన రీతిలో క్లాసులు బోధించి, కౌన్సిలింగ్ నిర్వహించి గాడిలో పెట్టే ప్రక్రియ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు ఎవరి ప్రలోభాలకు తలొగ్గి, రెడ్డెక్కినట్టుగా దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. పాఠశా లలో ప్రిన్సిపల్ అనుమతి లేకుండా ప్రవేశించడాన్ని నిషేదించామని, అలా వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. సేవాలాల్ జయంతి నిధులు దుర్వినియోగం చేశారని వచ్చిన ఆరోపణలు సరికావన్నారు. ఈ విచారణ కమిటీలో సీనియర్ ప్రిన్సిపాల్ సుమతి, అమర్ సింగ్, లలితదేవి పాల్గొన్నారు.

# శివన్నగూడెం ప్రాజెక్టులో అక్రమ మట్టి తరలింపు -- నలుగురిపై కేసు నమోదు




**మర్రిగూడ, ఏప్రిల్ 08: (ప్రజాదర్బార్)**శివన్నగూడెం ప్రాజెక్టు పరిధిలో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతుండగా అధికారులు పట్టుకున్న ఘటన చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున సుమారు 05:00 గంటల సమయంలో అందిన సమాచారం మేరకు అధికారులు ప్రాజెక్టు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు మరియు ఒక జేసీబీ యంత్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నక్క అనిల్, నక్క రాములు, మోర సాయి, నల్లబోతు నరేష్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ, "ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను అక్రమంగా తరలించడం చట్ట విరుద్ధం. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. అక్రమ మట్టి తరలింపులపై ప్రత్యేక నిఘా పెట్టి, కఠిన చర్యలు కొనసాగిస్తాం" అని హెచ్చరించారు. ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను ఎస్ఐ కోరారు.

# అంగన్వాడిలకు సెల్ ఫోన్ లు అందజేసిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ ఏప్రిల్ 8 (ప్రజా దర్బార్):-** సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాల సేవలను లబ్ధిదారులకు మెరుగైన, నాణ్యమైన, పారదర్శకమైన సేవలందించేందుకు విస్తృతపరచాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని 194 మంది అంగన్ వాడీ టీచర్లకు ఎన్ హెచ్ టి ఎస్, పోషణ ట్రాకర్ యాప్ లను పొందుప ర్చేందుకు సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పేదలకు అందజేసేందుకు, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా నూతన సాంకేతికతో అంగన్ వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకందిస్తున్న సేవలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంబంధించిన ప్రతి డాటా ను ఈ యాప్ లో పొందుపరచాలన్నారు. అనంతరం 251 అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రాధిక, నాగమణి, నజీమా బేగం మహమ్మద్, వాణి, హేమాదేవి, పద్మ, నిహారికలతో పాటు అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్....



**ఖమ్మం ప్రజా దర్బార్ ఏప్రిల్ 08...(ప్రతినిధి)**ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన సందర్భంగా ఘనంగా కేక్ కటింగ్ చేయటం జరిగినది భద్రం గారు జన్మదిన సందర్భంగా కొంతమంది అనాధలకు పండ్లు బిర్యానీ ప్యాకెట్లు ఇవ్వటం జరిగినది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న సభ్యులు గౌరవ సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ వైస్ ప్రెసిడెంట్ పాషా ట్రెజరర్ సైదులు సెక్రట రీ జానీ ట్రెజరర్ టు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసిం హారావు మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు ఈసీ మెంబర్ అంజి వెంకటేశు ఫయాజ్ వడ్లకొండ శీను శ్రీకాంత్ దిలీపు పాల్గొనడం

# ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర ఖండన

**అల్వాల్,ఏప్రిల్ 8(ప్రజాదర్బార్):** మల్లికార్జున్ ఖర్గే ఇటీవల బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలను స్థానిక బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు. బుధవారం అల్వాల్లో వారు మీడియాతో మాట్లాడారు.. ఈ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంతో కూడుకున్నవిగా,అసత్యాలపై ఆధారపడినవిగా మరియు దేశ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సామాజిక సేవ మరియు జాతీయ ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థలను ఈ విధంగా విమర్శించడం తగదని అన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ దాదాపు శతాబ్ద కాలంగా సామాజిక సేవలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తోందని గుర్తుచేశారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం సెక్యులర్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, పరస్పర గౌరవం వంటి విలువలు పాటించాల్సిన అవసరం ఉందని సూచిం చారు. అదేవిధంగా, కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించాలనే స్ఫూర్తికి విరుద్ధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ అవి నిజాలపై ఆధారపడి, బాధ్యతతో ఉండాలని అన్నారు. ఖర్గే తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతమైన రాజకీయ సంభాషణ కొనసాగించాలని సూచించారు.

# తంగళ్ళపల్లిలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు స్థల పరిశీలన



**తంగళ్ళపల్లి, ఏప్రిల్ 08 (ప్రజా దర్బార్):**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించి స్థల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగన్న పాల్గొని, టోర్నమెంట్ నిర్వహణకు అనుకూలమైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై నాయకులతో చర్చించి, టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ బండిదేమే దేవదాస్, మాజీ ప్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి, పడగల రాజు, మాజీ సర్పంచ్ మాట్ల మధు, వేణుగోపాల్ రావు, అంగర రవీందర్, నేరెళ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్ మెట్ లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత






**మల్కాజిగిరి, ఏప్రిల్ 8, (ప్రజాదర్బార్):** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం, రేషన్ దుకాణాలు ద్వారా ఉచితంగా అందజేస్తున్నరేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం అందుకున్న ఎస్ఓటీ, నేరేడ్ మెట్ పోలీసులు అక్రమంగా తరలిస్తు న్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నా రు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తుర్కపల్లి నాగాయన్‌పల్లి తండాకు చెందిన బానోతు ఈశ్వర్ (23), బానోతు కవిత (57), మరో మైనర్ బాలుడుతో కలిసి బుధవారం ఉదయం సుమారు 9.30 గంటల సమయం లో నేరేడ్ మెట్ లోని న్యూ విద్యానగర్ సమీపంలోని అశోక్ లేలాండ్ గూడ్స్ ఆటోలో 96 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తర లిస్తుండగా ఎస్ఓటీ, నేరేడ్మెట్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యం అమ్మవద్దని, ఇంట్లో కుటుంబ సభ్యు లు తినటానికి వాడుకోవాలని పోలీసులు సూచించారు. ఎవరైనా రేషన్ బియ్యం అమ్మినా, లేదా కొన్నా, తాము ప్రత్యేక నిఘా ఉంచి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నేరేడ్ మెట్ పోలీసులు హెచ్చరించారు

# మద్యం తాగి వాహనం నడిపితే పదివేల ఫైన్..!

## - వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఎస్సై వెంకటేశ్వర్లు




**హుస్నాబాద్ ఏప్రిల్ 9 (ప్రజాదర్బార్):**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే పదివేల రూపాయల జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. తలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని లైసెన్స్ లేని వారు లైసెన్స్ తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఏఎంసిలో 11 గ్రామపంచాయతీల విలీనం



**చిట్యాల ఏప్రిల్ 08(ప్రజాదర్బార్)**చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి 11 గ్రామపంచాయతీ లను విలీనం చేయడం జరిగిందని చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్లో బుధవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత నెల 31న జీవో నెంబర్ 22ను విడుదల చేసి చౌటుప్పల్ ఏఎంసి పరిధిలో ఉన్న చిట్యాల మండలంలోని 11 గ్రామ పంచాయతీ లు పెద్దకాపర్తి, చిన్న కాపర్తి, ఏపూరు, పిట్టంపల్లి, వెలిమినేడు, గుండ్రంపల్లి, పేరేపల్లి, సుంకేనపల్లి, బోయగుబ్బ ఆరెగూడెం, బొంగొనిచెరువు గ్రామాలను చిట్యాల వ్యవసాయ మార్కెట్ లో విలీనం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ జానయ్య మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# చెరువులు కుంటలు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.. డిఈఈ సమ్మయ్య..





**మాడ్గుల ఏప్రిల్ 08( ప్రజా దర్బార్):** మండలంలోని చెరువులు,కుంటలు నిబంధనలకు విరుద్ధంగా కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చిన్న నీటిపారుదల శాఖ డిఈఈ సమ్మయ్యఅన్నారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి కొత్తచెరువు లోని సర్వే నెంబర్ 168 లో గత నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరువు భూమిని కొనుగోలు చేసి చెరువు అలుగుకు అడ్డంగా కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రైతులు, యువత చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా అందుకు స్పందించిన ఆయన బుధవారం గ్రామ రైతుల సమక్షంలో జెసిబి సహాయంతో అలుగుకు అడ్డంగా చేసిన ఫెన్సింగ్ ను తొలగించార్ను. తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు గోవిందు శ్రీధర్, గ్రామ రైతులు, యువకులు చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయాల రక్షణకు ఎమ్మెల్యేకు వినతి



**అల్వాల్, ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్) :** రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావితమవుతున్న దేవాలయాలను కాపాడాలని కోరుతూ నేమూరి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లోతుకుంట ముత్యాలమ్మ దేవాలయ కమిటీ, శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆనంద్, రాజేష్ కన్న గౌడ్, డోలి రమేష్, కృష్ణ, శ్రీశైలం, నాగరాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ ఎంఆర్వో కార్యాలయం పునరుద్ధరణ, పూజలు




**అల్వాల్, ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్):** అల్వాల్ తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ రాములు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకుడు దండుగుల వెంకటేష్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో బైక్ చోరీ

**అల్వాల్, ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి లయోలా కాలేజ్ వెనుక గేట్ సమీపంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద పార్క్ చేసిన గ్లామర్ బైక్ (టూ36జ6025) చోరీకి గురైంది. కొంపల్లికి చెందిన విద్యార్థి సాత్విక్ గౌడ్ పరీక్షకు వెళ్లి తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఆన్‌లైన్ ట్యూషన్ పేరుతో మోసం

**అల్వాల్, ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్):** ఆన్‌లైన్ ట్యూషన్ జాబ్ పేరుతో యువకుడిని మోసం చేసిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి భూపతిరావు నగర్‌కు చెందిన హిమాన్షు వినోద్ బిహాని నుంచి మోసగాళ్లు యూపీఐ ద్వారా రూ.1,07,324 వసూలు చేశారు. మోసం తెలిసిన వెంటనే బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చేస్తాం



**మునుగోడు ఏప్రిల్ 8 (ప్రజాదర్బార్ )**మునుగోడు గ్రామ పంచాయతీ లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నీటి కొరత ఉన్నదని తెలుసుకున్న సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు నీటి దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతీ నిధులతో బుదవారం రోజు బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూవేసవిలో మంచి నీటి కొరత లేకుండా చూస్తామన్నారు . నీటి కొరత తీర్చేందుకు బోర్ వేపియడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ,వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com